# నీలగిరి వార్త

మన కోసం మన వార్త


## నిషేధిత జాబితా పేరుతో వేధింపులు...

- ప్రజలను ఇబ్బంది పెట్టే అధికారం ఎక్కడిది
- ఉప్పల్ బాధితులతో హరీష్ రావు

హైదరాబాద్,ఆగస్ట్22నీలగిరి వార్త



నిషేధిత జాబితా పేరుతో ప్రజల భూము లను కబ్జా చేసే హక్కు ఎవరు ఇచ్చారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు ప్రశ్నించారు. ఇది 30 శాతం కమిషన్ సర్కార్ అని ప్రజలే అంటు న్నారని తెలిపారు. ...మిగతా 2 లో...



## రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం మోకాలడ్డు

- సిఎం అమెరికా పర్యటన తిరస్కరించడం నిరంవకుశం
- మంత్రి పొన్న ప్రభాక్ విమర్శలు

సిద్దిపేట,ఆగస్ట్22నీలగిరి వార్త

తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అడ్డంకులు సృష్టిస్తోందంటూ బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సీరియస్ అయ్యారు.



## తెలంగాణలో విద్యా,పరిశోధనలకు కేంబ్రిడ్జ్ సహకారం

- యూనివర్సిటీ ప్రతినిధులతో సిఎం రేవంత్ చర్చలు
- హైదరాబాద్‌లో విద్యావ్యవస్థ పటిష్టతకు అంగీకారం

హైదరాబాద్, ఆగస్ట్22

నీలగిరి వార్త

తెలంగాణలో విద్య, పరిశోధన, ఆవిష్కరణలు, స్టార్టప్ రంగాలను మరింత బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రైజింగ్ ప్రతినిధులు కేంబ్రిడ్జ్ యూనివర్సిటీకి చెందిన విద్యావేత్తలు, ప్రతినిధులతో సమావేశమై పలు అంశాలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా విద్య, పరిశోధన రంగాల్లో పరస్పర సహకారం, అంతర్జాతీయ స్థాయి విద్యా కార్యక్రమాలను హైదరాబాద్‌లో నిర్వహించడం, సంయుక్త పరిశోధనలకు అవకాశాలు కల్పించడం వంటి అంశాలపై చర్చ జరిగింది. హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి విజ్ఞాన, పరిశోధన, ఆవిష్కరణల కేంద్రంగా తీర్చిదిద్దాలన్న తెలంగాణ ప్రభుత్వ లక్ష్యాలను ప్రతినిధులు కేంబ్రిడ్జ్ బృందం దృష్టికి తీసుకెళ్లారు.



## ఆర్ఎఫ్‌సీఎల్ షట్‌డౌన్‌తో యూరియాకు కొరత

- తక్షణం జోక్యం చేసుకోవాలన్న మంత్రి తుమ్మల

హైదరాబాద్,ఆగస్ట్22నీలగిరి వార్త

రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సీఎల్) షట్ డౌన్‌పై తక్షణమే జోక్యం చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వ రరావు విజ్ఞప్తి చేశారు.

## సచివాలయం ముందు పెద్ద గుంత...

- లంకె బిందెల కోసం తవ్వారా అంటూ కెటిఆర్ సెటైర్లు

హైదరాబాద్,ఆగస్ట్22నీలగిరి వార్త



హైదరాబాద్‌లోని రోడ్ల దుస్థితికి సంబంధించిన ఓ వీడియో సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. ఏకంగా తెలంగాణ సచివాలయం ముందే పెద్ద గుంత తవ్వి అలాగే వదిలేయడంపై ఓ నెటిజన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ భారీ గుంతను చూపిస్తూ ఎక్స్‌లో చేసిన పోస్టుపై ఇప్పుడు పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది.



## టారిఫ్‌లతోనే అమెరికా ధనిక దేశంగా మారింది

- సుంకాలే తనకెంతో ఇష్టమైన పదమని చెప్పిన అమెరికా అధ్యక్షుడు
- విదేశీ కంపెనీలు అమెరికాలోనే కార్ల ఫ్యాక్టరీలు నిర్మిస్తున్నాయని వెల్లడి
- టారిఫ్‌ల వల్లే దేశంలోకి భారీగా పెట్టుబడులు వస్తున్నాయని వివరణ




## లా గ్రాడ్యుయేట్లకు సుప్రీంకోర్టు గుడ్ న్యూస్.. అర్హత సడలింపు...

- ఎంపికైన వారికి రెండేళ్ల పాటు ప్రత్యేక శిక్షణ, క్లర్క్‌షిప్

జ్యుడీషియల్ సర్వీసెస్ (న్యాయమూర్తుల నియామక) పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థుల అర్హత విషయంలో సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. న్యాయవాదిగా కనీసం మూడేళ్ల అనుభవం ఉండాలన్న నిబంధనను సడలించిన ధర్మాసనం, ఇకపై ఏడాది పాటు ప్రాక్టీస్ చేసిన అనుభవం ఉంటే సరిపోతుందని స్పష్టం చేసింది. ఈ మేరకు శుక్రవారం జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఏజీ మసీహ్, జస్టిస్ కే వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం 2:1 మెజారిటీతో ఈ తీర్పును వెలువరించింది




## యూపి ఎన్నికల్లో పటిష్ట చర్యలు...

02

- యోగి సహా 52మంది నేతలకు బుల్లెట్ ప్రూఫ్ జాకెట్లు

## హర్మూజ్‌పై ట్రంప్ కొత్త మెలిక

- ఇరాన్‌కు సాయం చేసే దేశాలపై ఆంక్షలు

వాషింగ్టన్,ఆగస్ట్22నీలగిరి వార్త



పశ్చిమాసియాలో అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మరోసాయి తారా స్థాయికి చేరేలా ఉన్నాయి. హర్మ్యాజ్ జలసంధి విష యంలో ఇరుదేశాలు పట్టువీడక పోవడమే అందుకు కారణం. హర్మ్యాజ్‌ను తమ భూ భాగంగా ప్రకటించిన డొనాల్డ్ ట్రంప్ టెహ్రాన్‌పై ఆర్థికపరమైన ఆంక్షలు విధిస్తామని హెచ్చరించారు.

## అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి.. డీఎంకే సంచలన నిర్ణయాలు..!

- డీఎంకే పార్టీ సంస్థాగత నిర్మాణంలో కీలక మార్పులు
- కొత్త నాయకత్వానికి అవకాశం కల్పించడమే ఈ సంస్కరణల ఉద్దేశం
- బ్రాంచ్ పార్టీ కార్యదర్శి పదవికి గరిష్ఠ వయోపరిమితి 45 ఏళ్లు



డీఎంకే అధ్యక్షుడు ఎంకే స్టాలిన్ పార్టీ సంస్థాగత నిర్మాణంలో కీలక మార్పులు చేపట్టారు. పార్టీకి కొత్త రక్తాన్ని తీసుకురావడమే లక్ష్యంగా పలు కీలక పదవులకు వయోపరిమితి విధించడంతో పాటు.. వరుసగా రెండు పర్యాయాలకు మించి ఆ పదవుల్లో కొనసాగకుండా కొత్త నిబంధనలు తీసుకొచ్చారు.చెన్నైలో జరిగిన డీఎంకే కార్యవర్గ సమావేశంలో ఈ మార్పులకు సంబంధించిన తీర్మానాలకు ఆమోదం లభిం చింది. ఈ సంస్కరణలు పార్టీ సంస్థాగత వ్యవస్థలో కొత్త నాయకత్వానికి అవకాశం కల్పిస్తాయని డీఎంకే వర్గాలు పేర్కొన్నాయి. అలాగే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి నుంచి పార్టీ వర్గాల్లో కొత్త ఉత్సాహం నింపుతాయని భావిస్తున్నారు.కొత్త నిబంధనల ప్రకారం బ్రాంచ్ పార్టీ కార్యదర్శి పదవికి గరిష్ఠ వయోపరిమితిని 45 ఏళ్లుగా నిర్ణయించారు. మున్సిపల్, సిటీ, టౌన్ పంచాయతీ వార్డు కమిటీ కార్యదర్శుల వయసు 50 ఏళ్లకు మించకూడదు.టౌన్ పంచాయతీ పార్టీ కార్యదర్శులు, ఏరియా కమిటీ కార్యదర్శులు, సిటీ కమిటీ కార్యదర్శులకు గరిష్ఠ వయోపరిమితిని 60 ఏళ్లుగా నిర్ణయించారు. ...మిగతా 2 లో...

# చేరుపల్లి రామాంజమ్మ మృతి బాధాకరం

## దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణానికి చెందిన చేరుపల్లి రామాంజమ్మ మృతి బాధాకరమని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.శనివారం దేవరకొండ పట్టణంలోని 10వ వార్డులో నిర్వహించిన చేరుపల్లి రామాంజమ్మ దశదిన కర్మ కార్యక్రమంలో రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని, ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.రామాంజమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# టిపిసిసి ఎస్సీ డిపార్ట్మెంట్ నల్లగొండ జిల్లా వైస్ చైర్మన్ గా

## నల్లవెల్లి వెంకటయ్య

**దేవరకొండ నీలగిరి వార్త**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ నల్లగొండ జిల్లా వైస్ చైర్మన్ గా నల్లవెల్లి వెంకటయ్య ను నన్ను నియామకం చేసినట్లు ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర చైర్మన్ మానుకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కల్వపల్లి సత్యనారాయణ, దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్, నలగొండ జిల్లా చైర్మన్ బోడ స్వామి లు తెలిపారు.ఈ సందర్భంగా నల్లవెల్లి వెంకటయ్య మాట్లాడుతూ నాపై విశ్వాసం ఉంచి ఇంతటి ముఖ్యమైన బాధ్యతను అప్పగించడం నాకు ఎంతో గౌరవంగా, బాధ్యతగా భావిస్తున్నాను. పార్టీ నాయకత్వం నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా అంకితభావంతో పనిచేస్తాను.కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, భారత రాజ్యాంగం అందించిన సామాజిక న్యాయం, సమానత్వం, స్వేచ్ఛ, సోదరభావం అనే విలువలకు కట్టుబడి పనిచేస్తూ, ఎస్సీ వర్గాల హక్కులు, సంక్షేమం, అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తాను.జిల్లా వ్యాప్తంగా ఎస్సీ డిపార్ట్మెంట్‌ను మరింత బలోపేతం చేయడం, పార్టీ కార్యకర్తలను సమన్వయం చేయడం, ఎస్సీ వర్గాల సమస్యలను పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకెళ్లడం, వాటి పరిష్కారం కోసం ప్రజల తరఫున నిబద్ధతతో పనిచేయడం నా ప్రధాన లక్ష్యాలుగా పనిచేస్తాను.నాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన పార్టీ నాయకత్వానికి, నాకు ఎల్లప్పుడూ అండగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు.పార్టీ బలోపేతం కోసం, ఎస్సీ వర్గాల అభ్యున్నతి కోసం, సామాజిక న్యాయం కోసం మరింత బాధ్యతతో, నిబద్ధతతో పనిచేస్తానని అన్నారు.





# సబ్సిడీపై కంది, మినుముల విత్తనాలు పంపిణీ

**మునగాల, ప్రతినిధి నీలగిరివార్త: ఆగస్టు 22**

మునగాల మండలంలో ఆరుతడి పంటలను ప్రోత్సహించడంతో పాటు పంట మార్పిడిని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు కంది, మినుములు, పెసర విత్తనాలను సబ్సిడీపై పంపిణీ చేశారు.వ్యవసాయ అధికారి కార్యాలయంలో నిర్వహించిన 'రైతులతో మాట--పంట మార్పిడికి బాట' కార్యక్రమంలో జిల్లాపరిషత్ సూర్యాపేట ఉప ముఖ్య కార్యనిర్వహణాధికారి, మండలప్రత్యేక అధికారి కె. మహాలక్ష్మి, ఎంపీడీవో కె.రమేష్ దీన్ దయాల్, ఇన్‌చార్జి తహసీల్దార్ డీ.వై. సత్యనారాయణ, వ్యవసాయ అధికారి బుంగరాజు, పాల్గొన్నారు.ఈసందర్భంగా అధికారులు మాట్లాడుతూ, తక్కువ నీటితో సాగు చేసే ఆరుతడి పంటలపై రైతులు దృష్టి సారించాలని సూచించారు. వరి సాగుకు ప్రత్యామ్నాయంగా కంది, మినుములు, పెసర వంటి పంటలను సాగు చేయడం ద్వారా నీటి వినియోగాన్ని తగ్గించడంతో పాటు రైతులకు అదనపు ఆదాయం లభించే అవకాశం ఉందన్నారు.ఈకార్యక్రమంలో ఏఈఓలు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు. రైతులకు సబ్సిడీపై కంది, మినుములు, పెసర విత్తనాలను అందజేశారు.



# దేవరకొండలో డాక్టర్ రాములు నాయక్ జ్ఞాపకార్థం ఆసుపత్రిలో రక్తదాన శిబిరం





## 100 మందికి పైగా రక్తదానం అందించిన డాక్టర్ రాములు నాయక్ అభిమానులు

## డాక్టర్లు ఉన్నంతకాలం స్మృతులు జ్ఞాపకాలు సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయి

**దేవరకొండ నీలగిరి వార్త**

పేదల డాక్టర్ గా పేరొంది నియోజకవర్గ వ్యాప్తంగా ఎంతో మందికి వైద్య సేవలు అందించిన గొప్ప మహనీయుడు కీర్తిశేషులు డాక్టర్ రాములు నాయక్ అని దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ రవి ప్రకాష్ అన్నారు. కీర్తిశేషులు డాక్టర్ రాములు నాయక్ ప్రథమ వర్ధంతిని ఈనెల 30న జరగనుండగా శనివారం దేవరకొండ పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో డాక్టర్ బాణావతి ఆంజనేయులు డాక్టర్ ప్రవళిక ఆధ్వర్యంలో దేవరకొండ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి అత్యవసర అవసరాల కోసం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు .ఈ రక్తదాన శిబిరాన్ని డాక్టర్ రవి ప్రకాష్ తో పాటు డాక్టర్ ఆంజనేయులు డాక్టర్ ప్రవళిక లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వర్గాలు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ రవి ప్రకాష్, డాక్టర్ బాణావత్ ఆంజనేయులు డాక్టర్ డాక్టర్ ప్రవళిక లు కీర్తిశేషులు డాక్టర్ రాములు నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయనతో గడిపిన జ్ఞాపకాలను స్మరించుకుంటూ మాట్లాడుతూ రాత్రయినా పగలైనా అది ప్రభుత్వ ఆసుపత్రి అయిన తన సొంత ఆసుపత్రి కి వచ్చే పేద రోగుల కోసం వైద్యం అందించేవాడని తన ఆసుపత్రిలో సైతం పేదలకు వైద్యం అందించి పేదల పెన్నిధిగా పేరుందినారని తెలిపారు. మానవత్వానికి మంచితనానికి మారుపేరుగా సేవయే పరమార్థిగా వైద్య సేవలు అందించి ప్రతి పేదవాడి హృదయాలలో చోటు సంపాదించిన పేదల డాక్టర్ రాములు నాయక్ అని పేరుందినట్లు తెలిపారు. నేటి సమాజంలోని డాక్టర్లకు డాక్టర్ రాములు నాయక్ ఆదర్శమని వారు పేర్కొన్నారు. ఒక మంచి డాక్టర్ని కోల్పోయామన్న బాధ ఎన్నటికీ తీరదని, డాక్టర్లు ఉన్నంతవరకు డాక్టర్ రాములు నాయక్ స్మృతులు జ్ఞాపకాలు సేవలు చిరస్థాయిగా ఉండిపోతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భాను ప్రకాష్, ప్రసాద్, జయప్రకాశ్, రమేష్ గౌడ్, రాంబాబు, కమల్ ,జయరాం, తదితరులు పాల్గొన్నారు.

# సర్ 2వ విడత ప్రక్రియపై ఓటర్లు అవగాహనతో సహకరించాలి





## బిఎల్ఎ ల కు, పార్టీ కార్యకర్తలకు నాయకులకు కు సూచించిన ఎమ్మెల్యే

**దేవరకొండ నీలగిరి వార్త**

ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (సర్ )-2026 రెండో విడత ప్రక్రియపై దేవరకొండ పట్టణంలోని వైష్ణవి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన శిక్షణ శిబిరంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొని బూత్ లెవెల్ ఏజెంట్లు ( బిఎల్ఎ లు), కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సర్ ప్రక్రియలో భాగంగా రెవెన్యూ అధికారులు, బూత్ స్థాయి అధికారులు (బి ఎల్ ఓ లు) ప్రతి ఓటరుకు ఎన్యూమరేషన్ ఫారాలను అందించారని తెలిపారు. సర్ కు ముందు దేవరకొండ అసెంబ్లీ నియోజకవర్గంలో 2,69,098 మంది ఓటర్లు ఉండగా, ఆగస్టు 17న ప్రచురించిన డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో 2,32,283 మంది ఓటర్లు ఉన్నారని చెప్పారు. మొత్తం 36,815 మంది ఓటర్లను వివిధ కారణాలతో తొలగించినట్లు తెలిపారు.తొలగించిన ఓటర్లలో 7,451 మంది మరణించినవారు, 7,629 మంది డూప్లికేట్ ఓటర్లు, 395 మంది ఆయా చిరునామాల్లో లేనివారు ఉన్నారని, మరో 21,313 మంది ఓటర్లు ఇతర ప్రాంతాలకు తరలివెళ్లినట్లు గుర్తించినట్లు ఎమ్మెల్యే వివరించారు.ఇప్పటికే తాజా ఓటరు జాబితాలను రెవెన్యూ అధికారులు బి ఎల్ ఓ లకు రెండు సెట్లుగా అందించారని, అందులో ఒక సెట్ బి ఎల్ ఓ వద్ద, మరో సెట్ ప్రజల పరిశీలన కోసం గ్రామాల్లో అందుబాటులో ఉంచారని తెలిపారు. ప్రజలు తమ పేర్లు, వివరాలను పరిశీలించుకుని ఏవైనా అభ్యంతరాలు లేదా మార్పులు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.ప్రస్తుత ఓటరు జాబితాలో 51,427 మంది ఓటర్లకు నోటీసులు జారీ చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఇందులో 4,784 మంది నో మ్యాపింగ్ 46,643 మంది లాజికల్ ఎర్రర్స్ కింద ఉన్నారని పేర్కొన్నారు. వీరికి సంబంధించి లిఆగస్టు 27, 2026 నుంచి సెప్టెంబర్ 27, 2026 వరకు ఆయా గ్రామాల్లోనే గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద రెవెన్యూ అధికారులు విచారణ నిర్వహిస్తారని చెప్పారు.నోటీసులు అందడంలో ఏదైనా ఇబ్బంది ఏర్పడినా, విచారణకు సంబంధించిన సమాచారం ఉన్న ప్రతి ఓటరు నిర్ణీత తేదీన తప్పనిసరిగా హాజరై తమ వద్ద ఉన్న ఆధారాలను సమర్పించాలని ఎమ్మెల్యే సూచించారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన 12 రకాల డాక్యుమెంట్లలో అందుబాటులో ఉన్న ఆధారాలను బి ఎల్ వో లు, తహసిల్దార్ లకు సమర్పించి తమ ఓటు హక్కును కాపాడుకోవాలని కోరారు.18 సంవత్సరాలు నిండినప్పటికీ ఓటరు జాబితాలో పేరు లేని వారు కొత్తగా ఓటరుగా నమోదు చేసుకునేందుకు మీ-సేవ ద్వారా ఫారం-6లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఇందుకు సెప్టెంబర్ 16, 2026 వరకు అవకాశం ఉందని, వచ్చిన క్లెయిమ్‌లు, అభ్యంతరాలను పరిశీలించి తుది ఓటరు జాబితాలో అర్హులైన వారిని నమోదు చేస్తారని చెప్పారు. తుది ఓటరు జాబితా అక్టోబర్ 19, 2026న ప్రచురించనున్నట్లు తెలిపారు.002 ఓటరు జాబితాతో ప్రస్తుతం ఉన్న 2025 ఓటరు జాబితాలో తేడాలు ఉన్న సందర్భాల్లోనే సంబంధిత ఓటర్లకు నోటీసులు జారీ చేస్తున్నట్లు ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ ప్రక్రియలో ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరి ఓటు హక్కును పరిరక్షించేందుకు అధికారులు, పార్టీ బూత్ స్థాయి ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.దేవరకొండ మున్సిపాలిటీ పరిధిలో ఓటర్లకు సేవలు మరింత సులభంగా అందించేందుకు మున్సిపల్ కమిషనర్‌ను అదనపు ఏఈఆర్వో గా నియమించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గంలో గతంతో పోలిస్తే అదనంగా 12 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా, మొత్తం పోలింగ్ కేంద్రాల సంఖ్య 338కు చేరిందని వెల్లడించారు. సర్ ప్రక్రియలో కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్లు అప్రమత్తంగా ఉండి, అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కు పరిరక్షణకు కృషి చేయాలని ఎమ్మెల్యే బాలు నాయక్ పిలుపునిచ్చారు. ప్రజలకు సరైన అవగాహన కల్పిస్తూ, ఓటరు జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా చూసేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా అధ్యక్షుడు పున్న కైలాష్ నేత, సర్ పార్లమెంట్ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు ముక్కమల్ల వెంకటయ్య గౌడ్, పట్టణ మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శిలు, కార్యదర్శులు, దేవరకొండ నియోజకవర్గం అన్ని మండలాధ్యక్షులు, కౌన్సిలర్లు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, బీఎల్ఏలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పారిశుద్ధ్యానికి పెద్దపీట.. గ్రామ సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ.

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఆగస్టు 22**

మునగాల :మండలపరిధిలోని నరసింహాపురం గ్రామపంచాయతీ లో.పారిశుద్ధ్య కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. గ్రామంలో ప్రతి వీధి వీధిలో ఉన్న. డ్రైనేజీలు. శుభ్రపరచి. దోమల మందు. పిచికారి చేసి... తదుపరి డ్రైనేజీ లో. బ్లీచింగ్ పౌడర్ ను.చల్లి.దోమల నివారణకు తగు చర్యలు తీసుకుంటున్నామని. అదేవిధంగా నేడు రాత్రి మరొకసారి. దోమల మందును. పొగ ద్వారా దోమలు వ్యాప్తి చెందకుండా. తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామని గ్రామ సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ తెలిపారు, ఈసందర్భంగా సర్పంచ్ సత్యనారాయణ మాట్లాడుతూ, గ్రామంలో,పారిశుద్ధ్యానికి, పెద్దపీట వేస్తూ పరిసరాలను ఎప్పటికప్పుడు గ్రామ పంచాయతీ సిబ్బందితో. వీధులను శుభ్రం చేస్తూ.ప్రతి శుక్రవారం వైద్య సిబ్బందితో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు అవగాహన కల్పిస్తూ.గ్రామంలో ఉన్న వీధులతోపాటు. గ్రామ ప్రజలు కూడా వారి వారి ఇల్లు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అలాగే. గ్రామంలో ఎలాంటి నీటి కొరత లేకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామని. . ఎప్పటికప్పుడు విద్యుత్ వీధి దీపాలను. ఏర్పాటు చేస్తూ ప్రజలు ఎలాంటి అసౌకర్యాలకు లోను కాకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామని. అలాగే



ప్రజలు కూడా.. సహకరించి.. వీధుల్లో చెత్త వేయకుండా. రోడ్లమీద... పశువులను కట్టేయకుండా.ఎవరు బహిరంగ మలవిసర్జన చేయకుండా.ప్రతి ఒక్కరూ మరుగు దొడ్లను నిర్మించుకోవాలని. గ్రామాన్ని పచ్చదనం పరిశుభ్రతలో. ముందు ఉంచాలని.దీనికి గ్రామ ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈకార ్యక్రమంలో ఉపసర్పంచ్, రెడ్డబోయినప్రశాంత్,వార్డు సభ్యులు షేక్ అజీజ్ మియా, పచ్చిపాల అశ్విని, వీరబోయిన నరేష్, కేసగాని కామేశ్వరి, రేవూరి కళ్యాణి,మీసాల బిక్షం, గ్రామపెద్దలు.బొమ్మ చిన్న వెంకన్న, కేశగాని వెంకన్న, రేవూరి బాబు,పంచాయతీ కార్యదర్శి బాలరాజు,గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.

# సాగర్ నీటి విడుదల షెడ్యూల్‌ను వెంటనే ప్రకటించాలి

## రైతుసంఘం జిల్లాఉపాధ్యక్షులు దేవర వెంకటరెడ్డి డిమాండ్

**మునగాల, ప్రతినిధి నీలగిరివార్త: ఆగస్టు 22**



మునగాల:నాగార్జునసాగర్ ఎడమ కాలువ ద్వారా సాగునీటి విడుదల షెడ్యూల్‌ను ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని రైతు సంఘం జిల్లాఉపాధ్యక్షులు దేవర వెంకటరెడ్డి డిమాండ్ చేశారు.ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావంతో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో నాగార్జునసాగర్‌లోకి తగినంత నీరు చేరలేదని, దీంతో సాగర్ ఆయకట్టుకు వరి సాగుకు నీరు ఇవ్వలేమని ప్రభుత్వం చెబుతోందన్నారు.అయితే వ్యవసాయ, రెవెన్యూ శాఖల అధికారులు సాగర్ ఆయకట్టు రైతులు వరి సాగు చేయకుండా ఆరుతడి పంటలు మాత్రమే సాగు చేయాలని పదేపదే సూచిస్తున్నారని, కానీ ఆరుతడి పంటలకు ఏ సమయంలో సాగర్ నీటిని విడుదల చేస్తారనే విషయాన్ని మాత్రం స్పష్టంగా ప్రకటించడం లేదన్నారు. దీంతో రైతులు ఆరుతడి పంటలు సాగు చేయాలా? వద్దా? అనే అయోమయంలో ఉన్నారని తెలిపారు.గతంలో నాగార్జునసాగర్‌లో 510 అడుగుల నీటిమట్టం ఉన్న సమయంలోనే వారబందీ విధానంలో సాగునీటిని విడుదల చేసి రైతులకు పంటలు పండించే అవకాశం కల్పించారని గుర్తుచేశారు. ప్రస్తుతం సాగర్ డ్యాంలో నీటిమట్టం 532 అడుగులకు చేరినప్పటికీ సాగునీరు ఎందుకు విడుదల చేయడం లేదో రైతులకు అర్థం కావడం లేదన్నారు.సాగర్ ఆయకట్టు రైతులు ఇప్పటికే లక్షల రూపాయలు ఖర్చు చేసి బోర్లు, బావుల ద్వారా నీటిని అందిస్తూ నాట్లు వేసుకున్నారని, ప్రస్తుతం నీరు అందక పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వం వెంటనే సాగర్ ఎడమ కాలువ ద్వారా నీటిని విడుదల చేసి ఆయకట్టు పరిధిలోని చెరువులు, కుంటలను నింపాలని కోరారు. తద్వారా పంటలతో పాటు సాగు, తాగునీటి సమస్యకు పరిష్కారం చూపి రైతులను ఆదుకోవాలని దేవర వెంకటరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ప్రగతి ఎన్క్లేవ్‌లో డ్రైనేజీ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

## హైడ్రా బృందంతో వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు అట్టేపల్లి రామప్రభు

**మియాపూర్ నీలగిరి వార్త ..**

మియాపూర్ డివిజన్ ప్రగతి ఎన్క్లేవ్‌లోని బచ్‌పన్ స్కూల్ సమీపంలో గత కొన్ని రోజులుగా తీవ్రంగా వేధిస్తున్న డ్రైనేజీ క్లీనింగ్ మరియు దుర్గంధం సమస్యపై హైడ్రా మాన్సూన్ టీమ్ అధికారులతో ప్రగతి ఎన్క్లేవ్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ప్రత్యేకంగా సమావేశమయ్యారు.స్కూల్ పరిసర ప్రాంతాల్లో డ్రైనేజీ పొంగిపొర్లుతుండటంతో వచ్చే విపరీతమైన దుర్గంధపు వాసన వల్ల స్థానిక నివాసితులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అసోసియేషన్ నాయకులు పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వర్షాకాలం దృష్ట్యా వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని, తక్షణమే డ్రైనేజీ పనులు చేపట్టి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని కోరారు.ఈ వినతిపై సానుకూలంగా స్పందించిన హైడ్రా మాన్సూన్ బృందం, యుద్ధ ప్రాతిపదికన రెక్టిఫికేషన్ (మరమ్మతు) పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రగతి ఎన్క్లేవ్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అట్టేపల్లి రామప్రభు , వైస్ ప్రెసిడెంట్ ఖాజా, ట్రెజరర్ చంద్రహాస్, ప్రకాష్, నాయుడు, అట్టేపల్లి ప్రశాంత్ తదితర కాలనీవాసులు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



# ఆర్కతల గ్రామం లో త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

## ఆర్క తల గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు నూతన పైపులైను ఏర్పాటు

## గ్రామ సర్పంచ్ గంజాయి రేణుక రాముడు

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా నవాబు పేట్ మండలం**

నవాబుపేట్ మండల కేంద్రంలోని ఆర్కతల గ్రామంలో. త్రాగునీటి సమస్యను పరిష్కరించేందుకు గ్రామ సర్పంచ్ గంజాయి రేణుక ఆధ్వర్యంలో నూతన పైపులైను పనులు చేపట్టారు గ్రామంలోని సుమారు 100కు పైగా కుటుంబాలకు త్రాగునీటి సమస్య ఇబ్బందులు లేకుండా నూతన పైప్ లైన్ ఏర్పాటు చేస్తున్నట్లు సీనియర్ నాయకులు గంజాయి రాములు తెలిపారు గ్రామ ప్రజలకు త్రాగునీటి ని అందుబాటులో తీసుకురావడమే లక్ష్యంగా ఈ పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తామని సర్పంచ్ గంజాయి రేణుక రాములు, ఉప సర్పంచ్. శివ నీల భాగయ్య గ్రామ ప్రజలు తదితరులు సీనియర్ నాయకులు గంజాయి రాములు తెలిపారు.







# నవాబు పేట్ జై భవాని టిఫిన్ సెంటర్‌లో పురుగులు పడిన అన్నం.

## చూసుకోలేదు అని పొంతనలేని సమాధానం

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

**నవాబుపేట్ మండలం**

నవాబుపేట్ మండల కేంద్రంలోని జై భవాని టిఫిన్ సెంటర్ హోటల్‌లో నాణ్యత ప్రమాణాలు పాటించకుండా వినియోగదారులకు పురుగులు పడిన అన్నాన్ని వడ్డిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. హోటల్‌లో ఆహార పదార్థాల నాణ్యతపై నిర్వాహకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఆహార పదార్థాలను పరిశుభ్రమైన వాతావరణంలో తయారు చేయడంతో పాటు నాణ్యత ప్రమాణాలు పాటించాల్సి ఉన్నప్పటికీ, అన్నంలో పురుగులు కనిపించడం పట్ల వినియోగదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి ఆహారం తీసుకోవడం వల్ల ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని వారు ఆందోళన చెందుతున్నారు.మండల కేంద్రంలోని హోటళ్లు, టిఫిన్ సెంటర్లలో ఆహార నాణ్యత, పరిశుభ్రత ప్రమాణాలు పాటిస్తున్నారా లేదా అనే విషయంపై ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు నిర్వహించాలని మండల ప్రజలు కోరుతున్నారు. జై భవాని టిఫిన్ సెంటర్‌లో కూడా సంబంధిత అధికారులు తనిఖీ చేసి, ఆరోపణలు నిజమని తేలితే నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.



# అంజయ్యనగర్ లో కుప్ప కూలిన ఏడంతస్తుల మేడ







## అక్రమ నిర్మాణాల జోరు పర్యవేక్షణలేని పట్టణ ప్రణాళిక విభాగం ఉదాసీనంగా అధికారులు..

## పరిశీలించిన పి ఎ సి చైర్మన్ గాంధీ, సంబంధిత అధికారులు..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

కొండాపూర్ డివిజన్ పరిధిలోని అంజయ్య నగర్ కాలనీలో నాలను అనుకుని అక్రమంగా అతి తక్కువ స్థలంలో ఏడు అంతస్తులతో నిర్మిస్తున్న భవనం ప్రమాదవశాత్తు ఒక్కసారిగా కుప్పకూలింది. విషయం తెలియగానే సంఘటన స్థలానికి సి ఎం సి కమిషనర్ సృజన, హైడ్రా కమిషనర్ రంగనాథ్ , జోనల్ కమిషనర్ మయాంక్ సింగ్ , డీసీపీ రీతి రాజ్, తహసీల్దార్ మహిపాల్ రెడ్డి , సి సి పి వెంకన్న, ఎన్ డి ఆర్ ఎఫ్, హైడ్రా, టౌన్ ప్లానింగ్, సి ఎం విభాగం అధికారులతో కలసి హుటాహుటిన చేరుకొని ,సంఘటన స్థలాన్ని పరిశీలించిన, సహాయక చర్యల్లో పాల్గొన్న పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ .ఈ సందర్భంగా పి ఎ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ భవనం ఆకస్మాత్తుగా కూలిపోవడం చాలా దురదృష్టకరమైన విషయం అని, చాలా బాధాకరం అని, నిర్లక్ష్యంగా నిర్మాణం చేపట్టిన వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, భవిష్యత్తు లో ఇటువంటి సంఘటనలు మళ్ళీ పునరావృతం కాకుండా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని, అధికారులుఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, నిర్లిప్తతను వదలాలని, అనుమతుల పై స్పష్టత కలిగి ఉండాలని, అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలని , సహాయక చర్యల్లో వేగం పెంచాలని , తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని అధికారులకు గాంధీ తెలియచేశారు. యజమాని,బిల్డర్ల అత్యాశ వలన అక్రమంగా నిర్మించిన భవనం కూలిపోవడం జరిగినది అని, దీని వలన పక్కనే ఉన్న నిర్మాణాలు సైతం పాక్షికంగా కూలిపోయాయి అని , ఇద్దరు మృతి చెందడం చాలా బాధాకరమైన విషయం అని, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను అని, వారికి ప్రభుత్వం తరుపున అన్ని విధాలుగా అండగా ఉంటామని పి ఎ సి చైర్మన్ గాంధీ తెలియచేశారు. పరిమితి కి మించి అంతస్తులు నిర్మిస్తున్న భవన యాజమానుల నిర్మాణం ల పై పిర్యాదులు చేసినా బుట్ట దాఖలు చేసి ముడుపుల కి కక్కుర్తి పడి అధికార దుర్వినియోగం జరిగిందని ప్రజా సంఘాలు, పౌర సమాజం బాహాటంగా తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లకొండ గ్రామంలో మహిళ భవన స్లాబ్ నిర్మాణం పనులకు శ్రీకారం

## కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించిన

## నవాబు పేట్ మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులు ఎల్లకొండ గ్రామ సర్పంచ్

## కావలి కొండల్ యాదవ్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

**నవాబుపేట్ మండలం**

నవాబుపేట్ మండల పరిధిలోని ఎల్లకొండ గ్రామంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న మహిళ భవన స్లాబ్ నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ నవాబుపేట్ మండల సర్పంచ్ సంఘం అధ్యక్షుడు కావలి కొండల్ యాదవ్ కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు ఈ సందర్భంగా సర్పంచ్ కొండల్ యాదవ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు రానున్న రోజుల్లో గ్రామానికి మరిన్ని సంక్షేమ పథకాలను తీసుకువచ్చి ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు ఎల్లకొండ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే విధంగా కృషి చేస్తామని పేర్కొన్నారు మహిళలకు అవసరాలను దృష్టిలో ఉంచుకొని నిర్మిస్తున్న మహిళ భవనం పూర్తయి హే గ్రామంలోని మహిళలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ పెంట అని రాంచందర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటయ్య గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుమ్మరి శివ. వార్డ్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా చిరంజీవి 71 వ పుట్టినరోజు వేడుకలు చేసిన జనసేన నాయకులు...

**ఎమ్మిగనూరు ఆగస్టు 22 నీలగిరి వార్త**





ఎమ్మిగనూరు మండల కేంద్రంలో మెగాస్టార్, పద్మభూషణ్ కొణిదెల చిరంజీవి అభిమానులు 71వ జన్మదినాన్ని అత్యంత ఘనంగా జనసేన నాయకులు కార్యకర్తలు నిర్వహించారు. అనంతరం ఎమ్మిగనూరు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో జనసేన ఆధ్వర్యంలో జనసేన పార్టీ ఎమ్మిగనూరు పట్టణ అధ్యక్షుడు సప్పోగు భాస్కర్ ఆధ్వర్యంలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పాలు, బ్రెడ్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పందికోన ఈరన్న సప్పోగు భాస్కర్ మాట్లాడుతూ.. చిరంజీవి జన్మదినాన్ని కేవలం వేడుకలకే పరిమితం చేయకుండా అభిమానాన్ని ప్రజాసేవగా మలచాలనే ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. చిరంజీవిని వేలాది మంది అభిమానులు ఆరాధ్య దైవంగా భావిస్తారని, ఆయన సేవా స్ఫూర్తితో పేదలు, బాధితులకు అండగా నిలవడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆది నాగేష్ ఆదేశాల మేరకు ఆయనతో కలిసి రోగులకు పాలు, బెడ్లు పంపిణీ చేసినట్లు భాస్కర్ తెలిపారు. ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న పేద రోగులకు అవసరమైన సహాయం అందించడంలో జనసేన కార్యకర్తలు ముందుంటామని వారు అన్నారు.అభిమానం మాటల్లో కాదు.చేతల్లో కనిపించాలి అనే నినాదంతో ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని భాస్కర్ తెలిపారు. జన్మదిన వేడుకలకు కొత్త అర్థం చేకూర్చేలా రోగులకు అండగా నిలవడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

# నవాబుపేట్ పోలీస్ స్టేషన్ సందర్శించిన

## జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఐపీఎస్

## స్వాగతం పలికిన. మోమిన్ పెట్ సీఐ వెంకటేట్. నవాబుపేట్ ఎస్సై గిరి





**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

**నవాబుపేట్ మండలం**

గ్రామీణ ప్రాంతాల్లో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, ప్రజలకు మరింత మెరుగైన పోలీస్ సేవలు అందించాలనే లక్ష్యంతో వికారాబాద్ జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐపీఎస్ వినూత్న ఆలోచనతో అమలు చేస్తున్న "వికారాబాద్ రక్షణ నేత్రం" కార్యక్రమంలో భాగంగా నవాబ్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన 110 సీసీటీవీ కెమెరాలను జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐపీఎస్. ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. నవాబ్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని యావపూర్ గ్రామంలో 24, నవాబ్‌పేట్‌లో 16, గొల్లగూడలో 12, పులుమామిడి గ్రామంలో 14, కొజ్జావనం పల్లిలో 16, ముబారక్‌పూర్‌లో 28 మొత్తం 110 సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసి పోలీస్ స్టేషన్‌కు అనుసంధానం చేశారు. దీంతో ఆయా గ్రామాల్లోని ప్రధాన ప్రాంతాలు, రహదారులు, కూడళ్లలో జరుగుతున్న కార్యకలాపాలను పోలీస్ స్టేషన్ నుంచే నిరంతరం పర్యవేక్షించే అవకాశం ఏర్పడింది. ఈ సందర్భంగా




ఎస్పీ. మాట్లాడుతూ "వికారాబాద్ రక్షణ నేత్రం" కార్యక్రమం ద్వారా జిల్లాలోని గ్రామాలు, పట్టణాల్లో సీసీటీవీ నిఘా వ్యవస్థను మరింత విస్తరించి, సాంకేతిక పరిజ్ఞానాన్ని పోలీసింగ్‌లో సమర్థవంతంగా వినియోగిస్తున్నామని తెలిపారు. సీసీటీవీ కెమెరాలు నేరాలను అరికట్టడంలోనే కాకుండా, నేరం జరిగిన అనంతరం నిందితులను గుర్తించడం, వారి కదలికలను పసిగట్టడం, నేర పరిశోధనలో కీలక ఆధారాలను సేకరించడంలో ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాల ద్వారా శాంతిభద్రతల పర్యవేక్షణ, అనుమానాస్పద వ్యక్తులు వాహనాల కదలికల గుర్తింపు, రోడ్డు భద్రత, నేరాల నియంత్రణ, నేర పరిశోధన వంటి అంశాల్లో పోలీసులకు మరింత సహకారం అందుతుందని ఎస్పీ గారు తెలిపారు. ప్రజలు కూడా తమ గ్రామాల భద్రత కోసం సీసీటీవీ వ్యవస్థ ఏర్పాటులో భాగస్వాములు కావాలని, పోలీసులకు సహకరించాలని సూచించారు. షటిల్ కోర్టు, ప్రహరీ గోడ ప్రారంభంఅదేవిధంగా నవాబ్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన షటిల్ కోర్టు మరియు ప్రహరీ గోడను కూడా జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐపీఎస్ ప్రారంభించారు. పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ, విధుల్లో నిత్యం ఒత్తిడితో పనిచేసే సిబ్బంది శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు క్రీడా సదుపాయాలు ఎంతగానో ఉపయోగపడతాయని ఎస్పీ గారు పేర్కొన్నారు. పోలీస్ సిబ్బంది క్రీడల్లో పాల్గొని ఆరోగ్యంగా, ఉత్సాహంగా ఉండాలని సూచించారు. గ్రామాల్లో సీసీటీవీ కెమెరాలు, ప్రహరీ గోడ, బ్యాడ్మింటన్ కోర్టు ఏర్పాటుకు కృషి చేసిన పోలీస్ అధికారులు, సిబ్బందిని, స్థానిక ప్రజలను ఎస్పీ అభినందించారు. ప్రజల సహకారంతో సీసీటీవీ నిఘా వ్యవస్థను మరింత విస్తరించి "సురక్షిత వికారాబాద్" నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ డిఎస్పి అంజయ్య, మోమిన్ పేట్ సిఐ వెంకటేట్, నవాబ్ పేట్ ఎస్ఐ గిరి , నవాబ్‌పేట్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రాలయం లో స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర

**మంత్రాలయం ఆగస్టు 22 నీలగిరి వార్త**

మంత్రాలయం మండల కేంద్రంలో స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి మంత్రాలయం టీడీపీ ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి, యువ నాయకులు ఎన్.రాజారెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరై స్వచ్ఛత, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగ వారు ప్రజలతో కలిసి స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా తడి-పొడి చెత్తను వేరు చేయడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, పరిశుభ్రమైన వాతావరణం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించడం, పచ్చదనాన్ని పెంపొందించడం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరంపీఎం సూర్యాఘర్ సోలార్ నుఒక ఇంటిలో ఏర్పాటు చేసిన సోలార్ విద్యుత్ ను వారు పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రమాదేవి, ఎంపీడీఓ నూర్జహాన్, పంచాయతీ సెక్రటరీ ఉపేంద్ర రెడ్డి,మండల అధ్యక్షులు గోపాల్ రెడ్డి, అశోక్ రెడ్డి, లక్ష్మయ్య,చావిడి వెంకటేష్, టౌన్ ప్రెసిడెంట్ వరదరాజు, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి బీమన్న, డీసీసీ తిమ్మప్ప, క్లస్టర్ ఇంచార్జి పవన్, రఘు,మల్లి,డేవిడ్,శివ తదితరులు పాల్గొన్నారు.




# ఐ పంగిడిలో ఘనంగా చిరంజీవి పుట్టినరోజు వేడుకలు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు మండలం ఐ.పంగిడి గ్రామంలో శనివారం మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకుని జనసేన పార్టీ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. జనసేన పార్టీ సీనియర్ నాయకులు చౌటుపల్లి శివ ఆధ్వర్యంలో ముందుగా కేక్ కట్ చేసి చిరంజీవికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు సమాజహితం దిశగా పలు సహాయాలను అందించారు. ఈ సందర్భంగా చౌటుపల్లి శివ మాట్లాడుతూ, ప్రజలకు సేవ చేయడంలో మెగాస్టార్ చిరంజీవి అందించిన స్ఫూర్తితోనే తాము ముందుకు సాగుతున్నామని తెలిపారు. పేదలకు, యువతకు అండగా నిలవడం పార్టీ ప్రధాన ధ్యేయమని ఆయన పేర్కొన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ తోటివారికి సహాయపడే గుణాన్ని అలవర్చుకోవాలని, యువత క్రీడలతో పాటు సామాజిక కార్యక్రమాలలో కూడా చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా ఐ పంగిడి కొత్తపేట అరుంధతి యువత వాలీబాల్ టీమ్ సభ్యులు గ్రౌండ్ అభివృద్ధి చేసుకునే నిమిత్తం రూ. 25 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అలాగే, ఇటీవల కాలంలో మరణించిన పంచాయతీ పారిశుద్ధ కార్మికుడు నామాల వెంకటరావు కుటుంబాన్ని కి అండగా నిలిచేలా రూ. 10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ సీనియర్ నాయకులు చౌటుపల్లి శివతో పాటు బీసీ నాయకులు డి.ఎన్.ఎల్. ప్రసాద్, చౌటుపల్లి సత్తిపండు, మడిచర్ల భద్రం, ఆర్.ఎస్.ఎన్., ఉంగరాల సతీష్, భీమడోలు శ్రీకాంత్, చౌటిపల్లి రాంబాబు, పేపయాయాల వీరన్న, మావూడూరి రాజు, తెలంగారెడ్డి గణేష్, చౌటిపల్లి వీరన్న, చౌటిపల్లి శ్రీను, కాసింశెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.





# డ్రగ్స్, గంజాయి నిర్మూలన, మహిళల భద్రతపై అవగాహన




**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు మండలంలోని ఉపాధ్యాయులు, విద్యార్థులకు డ్రగ్స్, గంజాయి నిర్మూలన, మహిళా భద్రత మరియు విద్యార్థుల రక్షణ అంశాలపై కొవ్వూరు పోలీసుల ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సి.ఐ. విశ్వం ముఖ్య అతిథిగా పాల్గొని ఉపాధ్యాయులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ విశ్వం మాట్లాడుతూ, డ్రగ్స్ మరియు గంజాయి వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేయడమే కాకుండా కుటుంబాలు, సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతుందని అన్నారు. ముఖ్యంగా విద్యార్థులు చెడు స్నేహాలు, సామాజిక మాధ్యమాల ప్రభావం, మత్తు పదార్థాలపై ఆసక్తి వంటి కారణాలతో డ్రగ్స్‌కు ఆకర్షితులు కాకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు నిరంతరం పర్యవేక్షిస్తూ అవగాహన కల్పించాలని సూచించారు. విద్యార్థుల్లో ప్రవర్తనలో ఆకస్మికంగా మార్పులు రావడం, చదువుపై ఆసక్తి తగ్గడం, తరచుగా పాఠశాలకు గైర్హాజరు కావడం, చెడు స్నేహాలు పెరగడం, అనుమానాస్పద వ్యక్తులతో సంబంధాలు కలిగి ఉండటం వంటి అంశాలను ఉపాధ్యాయులు గమనించాలని సూచించారు. విద్యార్థుల్లో ఎవరైనా డ్రగ్స్ లేదా గంజాయికి సంబంధించిన విషయాల్లో చిక్కుకున్నట్లు అనుమానం వచ్చినప్పుడు వారిని నిందించడం లేదా అవమానించడం కాకుండా, వారి పరిస్థితిని అర్థం చేసుకుని తల్లిదండ్రులు, పోలీసుల సహకారంతో సరైన మార్గంలోకి తీసుకురావాలని తెలిపారు. గంజాయి సాగు, విక్రయం, రవాణా, నిల్వ మరియు వినియోగానికి పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యువతను మత్తు పదార్థాలకు దూరంగా ఉంచడంలో పోలీసులతో పాటు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ప్రజలు బాధ్యత తీసుకోవాలని కోరారు. గ్రామాలు, విద్యాసంస్థల పరిసర ప్రాంతాల్లో డ్రగ్స్ లేదా గంజాయి విక్రయాలు, లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసినట్లయితే పోలీసులకు వెంటనే సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. మహిళలు, బాలికల భద్రతకు పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. విద్యార్థినులు ఎవరైనా వేధింపులు, అసభ్య ప్రవర్తన, స్టాకింగ్, బెదిరింపులు లేదా ఇతర ఇబ్బందులకు గురైతే భయపడ కుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పోలీసులను సంప్రదించాలని సూచించారు. డ్రగ్స్ మరియు గంజాయి లేని సమాజాన్ని నిర్మించడం ఒక్క పోలీస్ శాఖ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. డ్రగ్స్, గంజాయి నిర్మూలన, మహిళా భద్రత, బాలల రక్షణ వంటి అంశాల్లో పోలీసులతో సమన్వయంతో పనిచేస్తే సమాజంలో మరింత మెరుగైన ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో చివరగా మన విద్యార్థులను కాపాడుకుందాం... మన యువతను మత్తు పదార్థాలకు దూరంగా ఉంచుదాం, మహిళలకు సురక్షితమైన సమాజాన్ని నిర్మిద్దాం, డ్రగ్స్, గంజాయి రహిత సమాజం కోసం అందరం కలిసి పనిచేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు మండలంలోని సుమారు అరవై మంది ఉపాధ్యాయులు, జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు



# ఫార్మసీ కౌన్సిల్ సభ్యునిగా చిలువేరి మారుతి నియామకం

## ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర వైద్యారోగ్య శాఖ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

తెలంగాణ ఫార్మసీ కౌన్సిల్ సభ్యుడిగా కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన చిలువేరి మారుతి ని రాష్ట్ర ప్రభుత్వం నామినేట్ చేసింది. ఈ మేరకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఐదుగురికి అవకాశం కల్పించగా కామారెడ్డి నుంచి మారుతి కి సభ్యుడిగా అవకాశం లభించింది. ఈ నియామకంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు.



# స్వర్ణాంధ్ర 'స్వచ్ఛ ఆంధ్రా' కార్యక్రమంలో చీపురు పట్టిన ఎమ్మెల్యే ముప్పిడి






**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు : పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉంటారని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వర్రావు అన్నారు స్వచ్ఛ ఆంధ్రా...స్వర్ణ ఆంధ్రా లో బాగంగా కొవ్వూరు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో కొవ్వూరు శివానంద పార్కులో లో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు కూటమి నాయకులు పాల్గొన్నారు నాయకులు అధికారులు ముందుగా స్వచ్ఛ ప్రతిజ్ఞ చేశారు . అనంతరం ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు చీపురు పట్టి పరిసరాలను శుభ్రం చేశారు. పార్కులో చెత్తను, పిచ్చి మొక్కలను నాయకులు అధికారులు తొలగించారు. ఈ సందర్భంగా పార్కును అభివృద్ధి చేయాలని కోరుతూ వాకర్స్ క్లబ్ సభ్యులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్కును 26 లక్షల నిధులతో అభివృద్ధి చేయనున్నట్టు ప్రకటించారు. టెండర్ల ప్రక్రియ పూర్తికాగానే పనులు ప్రారంభిస్తారని హామీ ఇచ్చారు. స్వచ్ఛ ఆంధ్రా అందరి కార్యక్రమం అని, ప్రతి ఒక్కరు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా స్వచ్ఛ ఆంధ్రాను సాధించుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు సూరపనేని చిన్ని, పిల్లలమర్రి మురళీకృష్ణ, సూర్యదేవర రంజిత్, మద్దిపట్ల శివరామకృష్ణ, పొట్రు సిద్ధు భావన రాజేష్ కె నవ్య కొప్పాకు జవహర్ కల్లేపల్లి ప్రభాత్ పోలిశెట్టి శివ మున్సిపల్ కమిషనర్ సందీప్ కూటమి నాయకులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# కొవ్వూరు ఆర్డీవో కార్యాలయంలో 22-ఏ భూ సమస్యలపై ప్రత్యేక మేళా







**233 దరఖాస్తులు సేకరణ - మేళ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు**

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు ఆర్డీవో కార్యాలయంలో 22-ఏ నిషేధిత జాబితాలో ఉన్న భూముల సమస్యల పరిష్కారం కోసం శనివారం నిర్వహించిన ప్రత్యేక గ్రీవెన్స్ డే కార్యక్రమాని కొవ్వూరు ఆర్డీవో కె ఆనందరావు అధ్యక్షతన నిర్వహించారు కొవ్వూరు డివిజన్ పరిధిలో తొమ్మిది మండలాల నుంచి ప్రజల నుండి మొత్తం 233 దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వర రావు ఈ మేళాకు హాజరై భూ సమస్యల పరిష్కార ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లాలో 22-ఏ నిషేధిత జాబితాలో నమోదై రిజిస్ట్రేషన్లు నిలిచిపోయిన భూములకు సంబంధించిన దరఖాస్తులను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామాల వారీగా వచ్చిన దరఖాస్తులతో పాటు భూముల రికార్డులు, వెబ్‌ల్యాండ్ వివరాలు, డిజిటల్ రికార్డులు, అధికారుల ప్రొసీడింగ్స్‌ను తనిఖీ చేశారు. తప్పుగా 22-ఏ జాబితాలో చేరిన ప్రైవేటు పట్టా భూములను గుర్తించి, అర్హత ఉన్న కేసుల్లో నిబంధనల ప్రకారం క్లియరెన్స్ ఇవ్వాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా త్వరితగతిన న్యాయం జరిగేలా పారదర్శకతతో వ్యవహరించాలని సూచించారు. ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, ఈ ప్రత్యేక మేళా ద్వారా రిజిస్ట్రేషన్లు, ఇతర లావాదేవీలు చేసుకోలేక ఇబ్బందులు పడుతున్న ప్రజలకు సత్వర పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. ఆర్డీవో కె. ఆనందరావు మాట్లాడుతూ, దరఖాస్తుదారులు పట్టాదారు పాస్‌బుక్, అడంగల్, 1-బి, పాత రిజిస్ట్రేషన్ దస్తావేజులు, ఈసీ, ఆధార్ తదితర పత్రాలను సమర్పించాలని తెలిపారు. ఈ మేళాలో కొవ్వూరు నుంచి 71, గోపాలపురం నుంచి 70, నల్లజర్ల నుంచి 27, పెరవలి నుంచి 18, నిడదవోలు నుంచి 16, తాళ్లపూడి నుంచి 14, చాగల్లు నుంచి 9, ఉండ్రాజవరం నుంచి 5, దేవరపల్లి నుంచి 3 చొప్పున దరఖాస్తులు అందాయి. అని తెలిపారు . ఈ మేళలో 9 మండలాలకు చెందిన తహసీల్దార్లు సర్వే అధికారులు రెవెన్యూ అధికారులు ఇతర సంబంధిత శాఖ సిబ్బందితో పరిశీలించి పరిష్కారానికి అవసరమైన తుది పరి చర్యలను అధికారులు చేపట్టారు.

# తాళ్లపూడిలో స్వచ్ఛ ఆంధ్రా -- స్వర్ణ ఆంధ్రా కార్యక్రమంలో

## పాల్గొన్న కలెక్టర్ కీర్తి చేకూరి





**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి పరిశుభ్రత అనేది కేవలం ఒక ప్రభుత్వ కార్యక్రమం మాత్రమే కాదని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా స్వీకరించాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి పేర్కొన్నారు. పరిశుభ్రమైన పాఠశాలలు, గ్రామాలు మరియు పరిసరాల ద్వారానే ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడం సాధ్యమవుతుందని ఆమె స్పష్టం చేశారు. ప్రతి నెల మూడో శనివారం నిర్వహించే 'స్వచ్ఛ ఆంధ్రా -- స్వర్ణ ఆంధ్రా' కార్యక్రమంలో భాగంగా తాళ్లపూడి గ్రామంలోని జెడ్పీ హైస్కూల్ ఆవరణలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ కీర్తి చేకూరి విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు స్థానికులతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలోని పారిశుధ్య కార్మికులతో కలెక్టర్ ప్రత్యేకంగా ముఖాముఖి నిర్వహించారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలు, గ్రామ పారిశుధ్య నిర్వహణ తీరు అలాగే ప్రజలకు అందిస్తున్న సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పరిశుభ్రత అనేది ఇంటి నుంచి, పాఠశాల నుంచి ప్రారంభం కావాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులు తమ పాఠశాలను ఎప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు, తమ ఇళ్లలోనూ పరిసర ప్రాంతాల్లోనూ పరిశుభ్రత ప్రాముఖ్యతపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. తడి, పొడి చెత్తను వేరు చేసి నిర్దేశిత విధానంలో పారవేయడం, మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచుకోవడం మరియు వ్యక్తిగత శుభ్రత పాటించడం వంటి కీలక అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం చిన్నారులతో కలిసి కలెక్టర్ పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు. "ఆరోగ్యకరమైన పాఠశాలలు - ఆరోగ్యకరమైన ఆంధ్రప్రదేశ్" అనే నినాదంతో విద్యార్థులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు మరియు గ్రామస్థులతో కలిసి స్వచ్ఛ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్లమెంట్ అధికార ప్రతినిధి నామన పరమేశ్వరరావు, జిల్లా పంచాయతీ అధికారి వి. శాంతామణి, డివిజనల్ అభివృద్ధి అధికారి కె. శ్రీనివాసరావు, ఎమ్మార్వో లక్ష్మీ లావణ్య, ఇతర శాఖల అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, విద్యార్థినీ విద్యార్థులు, మహిళలు మరియు పారిశుధ్య కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సర్వమానవాళి సౌభ్రాతృత్వమే లక్ష్యంగా శాంతి ర్యాలీ మానవహారం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి సర్వ మానవాళి సౌభ్రాతృత్వాన్ని కోరుతూ, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో తాళ్లపూడి మండలంలో ఘనంగా శాంతి ర్యాలీ నిర్వహించారు. స్థానిక మాంటిస్సోరి స్కూల్ విద్యార్థులు మరియు తాళ్లపూడి మండల మానవత టీమ్ సంయుక్తంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సేవ కార్యక్రమాలతో పాటు సామాజిక అంశాల పట్ల కూడా తమ సంస్థ ఎప్పుడూ ముందుంటుందని నిర్వాహకులు తెలిపారు.

ఈ సందర్భంగా మాంటిస్సోరి స్కూల్ వద్ద ప్రారంభమైన భారీ ర్యాలీ ప్రధాన వీధుల గుండా సాగుతూ బస్టాండ్ సెంటర్ వరకు చేరుకుంది. అనంతరం బస్టాండ్ సెంటర్‌లో అందరూ కలిసి మానవహారం నిర్వహించి శాంతి సందేశాన్ని చాటారు. ఈ కార్యక్రమంలో శాంతి కమిటీ కన్వీనర్ సాయిబాబా, సంస్థ అధ్యక్షులు తైలం పోశారావు, మండల చైర్మన్ జనార్ధన్, సెక్రెటరీ తలారి రామ్మోహన్, జాయింట్ సెక్రెటరీ దుర్గాప్రసాద్, అభివృద్ధి కమిటీ కన్వీనర్ అంకె సురేష్, మాజీ అధ్యక్షులు శ్రీనివాస్, విశిష్ట దాత సూర్యనారాయణ, మాంటిస్సోరి స్కూల్ కరస్పాండెంట్ వివి అనిష్ ఈసీ మెంబర్లు మరియు మండల మానవత టీమ్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# రైతులను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం విఫలం..వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు వై. ప్రదీప్ రెడ్డి

**మంత్రాలయం, ఆగస్టు 22 నీలగిరి వార్త**

మంత్రాలయం: రైతులను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు వై.ప్రదీప్ రెడ్డి అన్నారు.మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు మంత్రాలయం మండలంలోని రచ్చుమర్రి గ్రామ శివారులో ఉన్న పలు రిజర్వాయర్ లను, ఎండి పోతున్న పంట పొలాలను ఆయన వైసిపి రాష్ట్ర కార్య నిర్వాహక కమిటీ సభ్యులు/ఆదోని అసెంబ్లీ పరిశీలకులు ఆర్.పురుషోత్తం రెడ్డి, వైసిపి మండల అధ్యక్షులు జి.భీమా రెడ్డి, సివి. కాంత రెడ్డి రచ్చుమర్రి గ్రామ రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ వర్షాలు సకాలంలో కురవకపోవడంతో రిజర్వాయర్లలు, తుంగభద్ర నది, ఎల్లెల్సీ కాలువలు బోసిపోయాయన్నారు.రైతులు ఆశించిన స్థాయిలో వర్షం లేకపోవడంతో రైతులు సాగు చేసిన పంటలు దిగుబడి లేక లక్షలాది రూపాయలు నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. సాగు, తాగు నీరు లేక రాయలసీమ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనీ తుంగభద్ర డ్యాం లో గతంలో 83 టీఎంసీలు ఉన్నప్పటికీ మన ఏపీ వాటా కింద రావాల్సిన వాటాను ఎల్లెల్సీ, తుంగభద్ర నది నీరిచ్చి అన్నదాతలను ఆదుకోవడం జరిగిందనీ ఇప్పుడు 93 టీఎంసీలు నీరు ఉన్నప్పటికి ఏపీకి ఎల్లెల్సీ, తుంగభద్ర నది కి రావాల్సిన నీరు కూడా రాలేదు. గత కొద్ది రోజుల క్రితమే ఎమ్మెల్యే బాలనాగి రెడ్డి బళ్లారి లో ఎల్లెల్సీ, తుంగభద్ర నదికి రావాల్సిన నీటి వాటాను వెంటనే విడుదల చేయాలని వినతి పత్రం అందజేశారు.ఇక నిర్లక్ష్యం వహిస్తే కర్నూలు కలెక్టరేట్ వద్ద నియోజకవర్గమే కాకుండా జిల్లా లోని రైతాంగంతో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.గత వైసిపి ప్రభుత్వ హయాంలో వైఎస్.జగన్ మోహన్ రెడ్డి దీర్ఘకాలిక ఆలోచన తో అన్నదాతలు సాగు చేసిన పంటలకు ప్రభుత్వమే బీమా చేయించే దని గుర్తు చేశారు.అదే విధంగా ఎల్ నినో తీవ్రత గురించి నియోజకవర్గం లో నిపుణుల పర్యటించిన సమయంలో కూడా రైతులు పూర్తి స్థాయిలో ఆశించిన పంటలు రాక ఇబ్బందులు పడుతున్నారు అని గుర్తించారు.ఇంత వరకు పంట నష్టం ప్రకటించలేదు. కావున బీమ కంపెనీలే కాకుండా కూటమి ప్రభుత్వం కూడా నష్ట పరిహారం అందించి అన్నదాతలను ఆదుకోవాలని ఆయన కోరారు.



# ఎమ్మిగనూరు లో టీడీపీ డోర్ టు డోర్ కార్యక్రమం.

**ఎమ్మిగనూరు ఆగస్టు 22 నీలగిరి వార్త**

ఎమ్మిగనూరు మండల కేంద్రంలో ఎమ్మెల్యే బీవీ.జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు 143వ బూత్‌లో యూనిట్ ఇన్‌చార్జ్ కదిరికోట షాలేము రాజు ఆధ్వర్యంలో డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా ప్రజలకు అవగాహన కల్పించారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్న సీఎం నారా చంద్రబాబు నాయుడుకు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని నాయకులు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతోందని నాయకులు తెలిపారు.



# నవంబర్ 30 వరకు సాగునీటి విడుదల

## టీబీ డ్యాం నుంచి ఎల్ఎల్‌సీకి రోజుకు 570 క్యూసెక్కులు.. ఐదు రోజుల్లో కర్నూలు సరిహద్దుకు నీరు

**కర్నూలు, ఆగస్టు 22:**

ఖరీఫ్ పంటలు కీలక దశలో ఉన్న సమయంలో తుంగభద్ర దిగువ కాలువ ఆయకట్టు రైతులకు సాగునీటి భరోసా కల్పించేలా జిల్లా సాగునీటి సలహా మండలి కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీటి వనరులను పరిగణనలోకి తీసుకుని టీబీ డ్యాం నుంచి తుంగభద్ర దిగువ కాలువకు రోజుకు 570 క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలని సమావేశంలో తీర్మానించారు. ఈ మేరకు అవసరమైన ఇండెంట్‌ను కూడా పంపించారు.కర్నూలు జిల్లా కేంద్రంలో జిల్లా జాయింట్ కలెక్టర్ నూర్ లా కమర్ ఆధ్వర్యంలో జరిగిన సాగునీటి సలహా మండలి సమావేశంలో జిల్లాలోని ప్రస్తుత నీటి పరిస్థితి, ఖరీఫ్ పంటలకు అవసరమైన నీరు, తాగునీటి అవసరాలు, రిజర్వాయర్లలో నీటి నిల్వలు తదితర అంశాలపై చర్చించారు. నవంబర్ 30 వరకు నీటి విడుదల కొనసాగించేలా నిర్ణయం తీసుకున్నట్లు సమావేశంలో వెల్లడించారు.

### రైతుల పంటలే ప్రధాన లక్ష్యం

ప్రస్తుతం సాగులో ఉన్న పంటలను కాపాడటమే ప్రధాన లక్ష్యంగా నీటి నిర్వహణ చేపడుతున్నట్లు ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ పి. టిప్పు సుల్తాన్, డిస్ట్రిబ్యూటర్స్ కమిటీ అధ్యక్షుడు ఎన్. రమాకాంత్‌రెడ్డి తెలిపారు. నీటి లభ్యతను బట్టి తాగునీరు, విద్యుత్ ఉత్పత్తికి అవసరమైన నిల్వలను రిజర్వాయర్లలో భద్రపరుస్తూనే, అందుబాటులో ఉన్న నీటిని సాగుకు వినియోగించేలా ప్రణాళిక రూపొందించినట్లు చెప్పారు.
టీబీ డ్యాం నుంచి విడుదలయ్యే నీరు సుమారు ఐదు రోజుల్లో తుంగభద్ర దిగువ కాలువ ద్వారా కర్నూలు జిల్లా సరిహద్దుకు చేరుకునే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. దీంతో ఆయకట్టు పరిధిలోని ప్రస్తుతం సాగులో ఉన్న పంటలకు అవసరమైన నీటిని అందించే అవకాశం ఏర్పడనుంది.

### నీటి వినియోగంపై అప్రమత్తత

వర్షపాతం పరిస్థితులు ఆశించిన స్థాయిలో లేకపోవడంతో ప్రతి నీటి బొట్టును జాగ్రత్తగా వినియోగించాల్సిన అవసరం ఉందని సమావేశంలో అభిప్రాయపడ్డారు. ఒకవైపు పంటలను కాపాడుతూ.. మరోవైపు ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా నీటి నిల్వలను సమతుల్యంగా




నిర్వహించాలని నిర్ణయించారు.
ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన నీటి వాటా పూర్తిస్థాయిలో రాష్ట్ర రైతులకు అందేలా సంబంధిత అధికారులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని సమావేశంలో నిర్ణయించారు. ముఖ్యమంత్రి, నీటిపారుదల శాఖ మంత్రి ఆదేశాల మేరకు నీటి లభ్యత, పంటల పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు వివరించారు.ఈ సమావేశంలో ఎమ్మెల్యే గౌరు చరిత, ఆలూరు నియోజకవర్గ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి, జిల్లా పరిషత్ చైర్మన్ పాపిరెడ్డి, ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ పి. టిప్పు సుల్తాన్, డిస్ట్రిబ్యూటర్స్ కమిటీ అధ్యక్షుడు ఎన్. రమాకాంత్‌రెడ్డి, ఎన్. గోవర్ధన్‌రెడ్డి, వి.ఎస్. ప్రసాద్, ధర్నా రెడ్డి, జిల్లా ఇంజనీర్ శైలేశ్వర్, నీటిపారుదల శాఖ ఇంజనీర్లు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.
పంటలకు నీరు అందేలా కాలువల పరిస్థితిని పర్యవేక్షిస్తూ, అవసరమైన సమయంలో నీటి విడుదలలో ఇబ్బందులు లేకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో నిర్ణయించారు.

# వరంగల్‌లో తీవ్ర ఉద్రిక్తత వైద్యుల నిర్లక్ష్యానికి గర్భిణీ బలి?

## వెంకట్రామ రోడ్డుపై కుటుంబ సభ్యుల భారీ రాస్తారోకో.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ కాశిబుగ్గ ప్రాంతంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. వైద్యుల తప్పుడు చికిత్స వల్లే గర్భిణీ మహిళ ప్రాణాలు కోల్పోయిందంటూ బాధితులు ఆందోళనకు దిగారు.మృతురాలు కాశిబుగ్గకు చెందిన అస్త్రం బుటా లత కు (34). పుట్టిన శిశువు క్షేమంగా ఉన్నట్లు సమాచారం.గత మంగళవారం కాశిబుగ్గ డాక్టర్ సంధ్యారాణి ఆసుపత్రిలో లతకు ఉదయం డెలివరీ ఆపరేషన్ జరిగింది. కొద్ది సమయం లోనే ఫిట్స్ రావడంతో వరంగల్ సంరక్ష ఆసుపత్రికి తరలించారు.సంరక్ష ఆసుపత్రిలో తప్పుడు వైద్యం అందించడం వల్లే అస్త్రం బూటా( లత) ఈరోజు ఉదయం 11 గంటలకు మృతి చెందిందని కుటుంబ సభ్యుల ఆరోపణ.న్యాయం జరిగే వరకు కదిలేది లేదంటూ బంధువులు రోడ్డుపై బైఠాయించడంతో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయింది. రంగంలోకి దిగిన పోలీసులు పరిస్థితిని అదుపు చేస్తున్నారు.



# వెలుగులో అత్యంత వైభవంగా మెగాస్టార్ జన్మదిన వేడుకలు

## - చిరంజీవి ప్రజా సేవాసమితి ఆధ్వర్యంలో అన్నవితరణ

**నీలగిరి వార్త.**

: తెలుగు చలన చిత్ర సీమ లెజెండ్,సమాజ సేవకుడు,ప్రజా నాయకుడు,మెగాస్టార్ చిరంజీవి 71వ పుట్టినరోజును పురస్కరించుకొని శనివారం మదనపల్లి చిరంజీవి ప్రజా సేవాసమితి రాయల్ బుక్ స్టాల్ సుధాకర్,సిటీఎం భాస్కర్,నక్కల దిన్నె శ్రీనివాసులు,దేవళం వీధి లక్ష్మణ మూర్తి మరియు అభిమాన సంఘం సభ్యులు వెలుగు ప్రత్యేక పాఠశాలకు విచ్చేసి వెలుగు సెక్రటరీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి దివ్యాంగులకు మరియు వృద్దులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.వెలుగు సెక్రటరీ యం.ఉదయ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం చిరంజీవి జన్మదినం సందర్భంగా చిరంజీవి ప్రజాసేవా సమితి సభ్యులు మా వెలుగు సంస్థకు విచ్చేసి దివ్యాంగులకు మరియు వృద్దులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలియజేసి మొమెంటోను అందజేశారు.ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ సినీ రంగంలోనే కాకుండా సమాజ సేవా కార్యక్రమాల్లో నిజమైన హీరో చిరంజీవి అన్నారు.గతంలో బ్లడ్ బ్యాంక్ ను ఏర్పాటు చేసి ఆపదలో ఉన్న వారికి సకాలంలో రక్తాన్ని సరఫరా చేసి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపారని కొనియాడారు.భవిష్యత్తులో సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని వారు స్పష్టం చేశారు.ఈ కార్యాక్రమంలో చిరంజీవి అభిమాన సంఘం సభ్యులు నక్కలదిన్నె శ్రీనివాసులు,సీటీఎం బాస్కర్,దేవళం వీధి లక్ష్మణమూర్తి వెలుగు సెక్రటరీ యం.ఉదయ మోహన్ రెడ్డి,ప్రిన్సిపాల్ లీనా కుమారి,వార్డెన్ స్వీటీ,వెలుగు సిబ్బంది,దివ్యాంగులు,వృద్దులు పాల్గొన్నారు.

# కాకినాడ జీజీహెచ్‌లో అధునాతన క్యాన్సర్ చికిత్సా కేంద్రం

## రూ.36.6 కోట్లతో అత్యాధునిక లీనాక్ యంత్రం.. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషి ఫలితం

**నీలగిరి వార్త.**

కాకినాడ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (జీజీహెచ్)లో అధునాతన క్యాన్సర్ చికిత్సా కేంద్రం ఏర్పాటుకు మార్గం సుగమమైంది. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం ఎమ్మెల్యే శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రత్యేక చొరవతో రూ.36.6 కోట్ల వ్యయంతో అత్యాధునిక డ్యూయల్ ఎనర్జీ లీనియర్ యాక్సిలేటర్ (వాxచీూజ) యంత్రం మంజూరైంది. ఓఎన్‌జీసీ సీఎస్ఆర్ నిధుల ద్వారా ఈ యంత్రం ఏర్పాటుకు అవసరమైన నిధులు సమకూరనున్నాయి. లీనాక్‌తో పాటు సీటీ సిమ్యులేటర్, హెచ్‌డీఆర్ బ్రాకీథెరపీ, డోసిమెట్రీ తదితర అత్యాధునిక పరికరాలను కూడా అందుబాటులోకి తీసుకురావడానికి ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తించేందుకు రూ.3.5 కోట్లతో మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వాహనం కూడా త్వరలో అందుబాటులోకి రానుంది.

### తుది దశలో అధునాతన భవనం

కాకినాడ జీజీహెచ్‌లో రెడ్‌క్రాస్ నిధులతో సుమారు రూ.7 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న అధునాతన క్యాన్సర్ చికిత్సా భవనం నిర్మాణం తుది దశకు చేరుకుంది. రేడియోథెరపీ బంకర్ ఏర్పాటుకు పూణేలోని అటామిక్ ఎనర్జీ రెగ్యులేటరీ బోర్డు అనుమతి లభించింది. ఈ బంకర్‌లోనే లీనాక్ యంత్రాన్ని ఏర్పాటు చేయనున్నారు.

### ఏడు జిల్లాల రోగులకు ప్రయోజనం

ప్రస్తుతం కాకినాడ జీజీహెచ్ క్యాన్సర్ రిఫరల్ కేంద్రంగా మాత్రమే సేవలందిస్తోంది. ఆధునిక ఆంకాలజీ సేవలు పూర్తిస్థాయిలో అందుబాటులో లేకపోవడంతో రోగులు హైదరాబాద్, చెన్నై, విశాఖపట్నం వంటి నగరాలకు వెళ్లాల్సి వస్తోంది. కొత్త చికిత్సా కేంద్రం అందుబాటులోకి వస్తే కాకినాడతో పాటు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, అనకాపల్లి, పోలవరం తదితర ప్రాంతాల క్యాన్సర్ రోగులకు అత్యాధునిక వైద్య సేవలు స్థానికంగానే అందనున్నాయి.

### నిపుణుల సేవలకు మరింత బలం

జీజీహెచ్‌లో ప్రస్తుతం ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, ఇద్దరు అసిస్టెంట్ ప్రొఫెసర్లు, సీనియర్ రెసిడెంట్, రేడియేషన్ సేఫ్టీ ఆఫీసర్‌తో పాటు 15 మంది జూనియర్ రెసిడెంట్లు సేవలందిస్తున్నారు. అత్యాధునిక యంత్ర పరికరాలు అందుబాటులోకి రావడంతో క్యాన్సర్ చికిత్సా విభాగం మరింత బలోపేతం కానుంది.కేంద్ర, రాష్ట్ర






ప్రభుత్వాలకు పవన్ కళ్యాణ్ కృతజ్ఞతలు
ఈ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వ సహకారం లభించడంపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. జీజీహెచ్‌కు లీనాక్ యంత్రం మంజూరు చేయడంతో పాటు ప్రజారోగ్య రంగాన్ని బలోపేతం చేయడంలో సహకరిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర పెట్రోలియం మరియు సహజ వాయువు శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పూరీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అలాగే రాష్ట్ర ప్రజల ఆరోగ్య సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రతిపాదనకు సంపూర్ణ సహకారం అందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఓఎన్‌జీసీ ఛైర్మన్ అరుణ్ కుమార్ సింగ్, రెడ్‌క్రాస్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో మెరుగైన వైద్య సేవలను ప్రజలకు చేరువ చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, అత్యాధునిక ఆరోగ్య సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.



# ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు

## చిరంజీవి అభిమానుల రక్తదానం అన్నదానం, మొక్కల పంపిణీ

## - హాజరైన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ తాతంశెట్టి నాగేంద్ర ముక్క సాయి వికాస్ రెడ్డి

**నీలగిరి వార్త.**

తిరుపతి జిల్లా రైల్వేకోడూరు నియోజకవర్గం చిట్వేలి మండలం రాజుగుంటలో మెగాస్టార్ చిరంజీవి 71వ జన్మదిన వేడుకలను అభిమానులు ఘనంగా నిర్వహించారు. రెండు రాష్ట్రాల సినీ డిస్ట్రిబ్యూటర్స్ కమిటీ ప్రముఖులు, నైజాం నీడెడ్ అధినేత, స్థానిక మాజీ ఎంపీటీసీ నానబాల నాగార్జున, టిడిపి నియోజకవర్గ నాయకులు, స్థానిక మాజీ సర్పంచ్ గుత్తి నరసింహులు, మండల జనసేన నాయకులు మాదాసు నరసింహ మద్దూరి మన్మధ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా భారీ రక్తదాన శిబిరంతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి మండలంలోని వివిధ ప్రాంతాలతో పాటు నియోజకవర్గంలోని పలువురు ప్రముఖులు, చిరంజీవి అభిమానులు, యువత పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేశారు.రక్తదాన శిబిరంలో 58 మంది అభిమానులు, యువత స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. తిరుపతికి చెందిన విజయశ్రీ బ్లడ్ బ్యాంక్ సహకారంతో రక్తసేకరణ కార్యక్రమం నిర్వహించారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరినీ అభినందిస్తూ వారి సేవా స్ఫూర్తిని నిర్వాహకులు కొనియాడారు. వారికి సర్టిఫికెట్లు అందజేశారు.రక్తదానం ద్వారా ప్రాణాలను కాపాడే సేవ చేయడమే కాకుండా పర్యావరణ పరిరక్షణకు కూడా తమ వంతు బాధ్యతగా భావిస్తూ రక్తదాతలకు మొక్కలను అందజేశారు. గుండాలపల్లికి చెందిన పగడాల మణి ప్రసాద్ ఆధ్వర్యంలో 100 చెట్లను పంపిణీ చేశారు. రక్తదాతలను 'ప్రాణదాతలతో పాటు పర్యావరణ ప్రేమికులు'గా గుర్తిస్తూ మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.విజయశ్రీ

# గండి ఆంజనేయ స్వామిని దర్శించుకున్న వైఎస్సార్‌సీపీ నేతలు

**నీలగిరి వార్త.**

శ్రావణ మాసం రెండో శనివారం సందర్భంగా గండి ఆంజనేయ స్వామిని ఖాజీపేట మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు దుగ్గిరెడ్డి మురళీమోహన్‌రెడ్డి, జిల్లా జనరల్ సెక్రటరీ డీబీ కొండారెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఎన్ని అక్రమ కేసులు పెట్టినా, ఈడీ అధికారులు ఎన్ని విచారణలు చేపట్టినా కడప పార్లమెంట్ సభ్యుడు వైఎస్ అవినాష్‌రెడ్డి కడిగిన ముత్యంలా బయటకు రావాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. అవినాష్‌రెడ్డికి న్యాయం జరగాలని, ప్రజలకు మేలు కలగాలని ఆకాంక్షించారు.

# రామిరెడ్డిగారిపల్లెలో సందడిగా సాగిన ఇంటింటికి తెలుగుదేశం

## - ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే షాజహాన్ బాషా

## - అపూర్వ స్వాగతం పలికిన టిడిపి నేత జెసిబి వేణు

**నీలగిరి వార్త.**

కూటమి పాలనలో గ్రామీణ ప్రాంతాల రూపురేఖలు మారుతున్నాయని ఎమ్మెల్యే మహమ్మద్ షాజొల్లె వేణు గోపాల్,పంచాయతీ ఐటిడిపి ప్రధాన కార్యదర్శి కొల్లె రాహుల్,పంచాయతీ మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి మాధవిల ఆధ్వర్యంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెబు పాలన దేశానికే ఆదర్శంగా నిలుస్తోందన్నారు.సూపర్ సిక్స్ సంక్షేమ పథకాల అమలుతో ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారన్నారు. అదేవిధంగా గ్రల్లో కూటమి అభ్యర్థులకు పట్టం కట్టాలని ప్రద్దికి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని కొనియాడారు.గతంలో ఎన్నడూ లేని విధంగా పంచాయతీలో అభివృద్ధి సరికొత్త పుంతలు తొక్కుతోం దన్నారు.ఆయన సారథ్యంలో నియోజకవర్గం గణనీయమైన అభివృద్ధి సాధిస్తోందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ టిడిపి అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి,నాయకులు జంగాల వెంకటరమణ,రైస్ మిల్ శశి కుమార్,బీదం గురునాథ్ యాదవ్,జి.వి నాయుడు ,ఈశ్వర్ నాయుడు,నయాజ్, ఖాదర్,కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

# గండిక్షేత్రంలో స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ

**నీలగిరి వార్త.:**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం గండి వీరాంజనేయ స్వామి దేవస్థానంలో స్వచ్ఛఆంధ్రపై ఆలయ ఇఓ విశ్వనాథ్, ఛైర్మన్ వెంకటస్వామి లు సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. శ్రావణమాస రెండో శనివారం ఉత్సవాలు జనసందోహంతో అత్యంత వైభవంగా కొనసాగాయి, తమ పరిసరాల పరిశుభ్రత కోసం ప్రతిరోజు కొంత సమయాన్ని కేటాయిస్తామని, స్వచ్ఛత కార్యక్రమాల్లో పాల్గొంటామని ప్రతిజ్ఞ చేశారు. అలాగే రెండో శనివారం స్వామి వారి దర్శనార్థం దాదాపు 50 వేల మంది భక్తులు పోటెత్తారు. భక్తులకు స్నాన ఘట్టాలు, త్రాగునీరు, అన్నదానం, క్యూలైన్ తదితర ఏర్పాట్లను అధికారులు ఏర్పాటు చేశారు. భక్తులకు అన్నదానంతో పాటు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# రౌడీ షీటర్ల వ్యవహార శైలిపై నిరంతరం నిఘా పెట్టాలి.






### వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేతఇ ఐపిఎస్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్ల వ్యవహార శైలి పట్ల అధికారులు నిఘా పెట్టాలని వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేత,ఐపిఎస్ అధికారులను అదేశించారు. నెల వారి నేర సమీక్షా సమావేశంలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ అధ్వర్యంలో శనివారం కమిషనరేట్ కార్యాలయములో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. డిసిపిలు, ఏసిపిలు పాల్గోన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ నేరాల నియంత్రణలో భాగంగా ప్రతి పోలీస్ అధికారి నిరంతరం శ్రమించాల్సి వుంటుందని,ప్రతి పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది తమ పరిధిలోని ప్రజలతో సత్సంబంధాలను కోనసాగించడంతో పాటు, వారి సమస్యలపై తక్షణమే స్పందించడం ద్వారా ప్రజలు పోలీసుల పట్ల స్నేహపూర్వకమైన వాతవరణం నెలకోల్పడం ద్వారా భవిష్యత్తులో ఎలాంటి శాంతి భద్రతల సంబంధించి ఎలాంటి సమస్యలు వచ్చిన వాటిని సులభంగా పరిష్కరించగలమని, ప్రధానం నేరంగా జరిగిన తరువాత చేసే దర్యాప్తు కన్నా నేరం జరగకుండా తీసుకునే ముందస్తూ చర్యలే కీలకమని. ప్రస్తుతం మత్తు పదార్థాల కారణంగా ఎంతో మంది యువత వారి భవిష్యత్తు అంధకారంగా మారుతోందని. ఈ సమస్యన నివారణకు పోలీస్ అధికారులు మత్తు పదార్థాల వినియోగదారుల గుర్తించడం ద్వారా వారితో విక్రయదారులకు కట్టడి చేయడంతో యువతను డ్రగ్స్ నుండి కాపాడుకోగలమని. ప్రతి పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ సిబ్బంది నియమించి వారి ద్వారా డ్రగ్స్ వినియోగ దారులు, విక్రయదారుల సమాచారం సేకరించాలని. గతంలో నేరాలకు పాల్పడి ప్రస్తుతం సమాజంలో జీవిస్తూన్న పాత నేరస్తుల కదలికలపై కుడా పోలీసులు కన్నెసి వుంచాలని, సైబర్ నేరగాళ్ల చేతుల్లో ప్రజలు మోసపోకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీస్ కమిషనర్ అధికారులు సూచించారు.అనంతరం పెండింగ్‌లోని కేసులకు సంబంధించి నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తు, ప్రస్తుతం కోర్టులో పెండింగ్‌లో వున్న కేసుల స్థితిగతులు, స్టేషన్ అధికారులు, సిబ్బంది పనితీరుపై పోలీస్ కమిషనర్ సంబందిత పోలీస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో డిసిపిలు అంకిత్ కుమార్, దారా కవిత, రాజమహేంద్ర నాయక్, కిషన్ సింగ్, అదనపు డిసిపిలు సురేష్‌కుమార్, బాలస్వామితో పాటు ఏసిపిలు ఇతర పోలీస్ అధికారులు పాల్గోన్నారు.

## రాష్ట్ర మహాసభల పోస్టర్లు విడుదల.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

అఖిల భారత యువజన సమాఖ్య)రాష్ట్ర మహాసభల పోస్టర్లను శనివారం వరంగల్ జిల్లా కేంద్రం హెడ్ పోస్ట్ ఆఫీస్ సర్కిల్ నందు జిల్లా అధ్యక్ష కార్యదర్శి మస్కా సుధీర్ ధర్మారపు సాంబమూర్తి విడుదల చేశారు ఈ సందర్భంగా సాంబమూర్తి మాట్లాడుతూ సెప్టెంబర్ 8, 9 ,10 వ తేది యాదాద్రి భువనగిరి జిల్లాలో జరుగు మహాసభలకు యువతి యువకులు పెద్ద సంఖ్యలో హాజరై మహాసభలను జయప్రదం చేయాలని కోరారు
పాలక పార్టీలు యువతకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని నిరుద్యోగ భృతి అందించాలని రాజీవ్ యువ వికాసం నిధులు విడుదల చేయాలని జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు దాడులను అరికట్టాలని విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసే గంజాయి మత్తు పదార్థాలు నియంత్రణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు యండి యాకూబ్ జగదీష్ సహాయ కార్యదర్శి తాత స్వాతి జిల్లా నాయకులు తోటరాజు రమేష్ గణేష్ నవీన్ నసురుద్దీన్ హంస ఉదయ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.




## రంగసాయిపేట కాలనీల అధ్యక్షుడు కర్నె రవీందర్ కు.

### దామెర చెరువు గుట్ట శివగంగేశ్వర స్వామి విగ్రహా ప్రతిష్ట ఆహ్వానం పత్రికను అందించిన.

### దామెర చెరువు స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు షేర్ అనిల్, సభ్యులు శంకర్ వెంకటేశ్వర్లు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

రంగసాయపేట శివారు ఖిలా వరంగల్ మండల్ పరిధిలోని దామరచెరువు గుట్ట పైన శివగంగేశ్వర స్వామి మండపాన్ని విగ్రహ ప్రతిష్ట సందర్భంగా శనివారం దామెర చెరువు అసోసియేషన్ అధ్యక్షులు షేర్ల అనిల్, కమిటీ సభ్యులు శంకేష్ వెంకటేశ్వర్లు రంగసాయిపేట కాలనీల అధ్యక్షుడు 41 వ డివిజన్ విశ్వనాథ్ కాలనీ అభయాంజనేయ స్వామి ఆలయ చైర్మన్ కర్నె రవీందర్ కు ఆహ్వాన పత్రికను అందించారు.



# కమ్యూనిస్టు ధ్రువతార కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి ఆశయ సాధన కోసం.

### సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి.

### మేకల రవి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు .

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

సురవరం సుధాకర్ రెడ్డి కలలు కన్న సమ సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మేకల రవి అన్ని వర్గాల ప్రజలను కోరారు,శనివారం సిపిఐ జిల్లా కార్యాలయం తమ్మెర భవన్లో సురవరం సుధాకర్ రెడ్డి ప్రథమ వర్ధంతిని ఘనంగా నిర్వహించిన సందర్భంగా మేకల రవి మాట్లాడుతూ సురవరం సుధాకర్ రెడ్డి విద్యార్థి దశనుండే పోరాటాలను ప్రారంభించి అన్ని వర్గాల ప్రజల సమస్యలు పరిష్కారం కావాలంటే దోపిడీ పీడన లేని సమాజం రావాలని అది కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలోనే సాధ్యమని విశ్వసించి ఏఐఎస్ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శిగా సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా దేశవ్యాప్తంగా అనేక ఉద్యమాలను నిర్వహించి, మనిషిని మనిషి దోపిడీ చేయలేని కులరహిత మతరహిత వర్గ రహిత సమాజం కోసం సోషలిస్టు వ్యవస్థ నిర్మాణం కోసం జీవితాంతం అనేక ఉద్యమాలను నిర్మించి స్వయంగా పాల్గొని తన ఆస్తులను సైతం పార్టీ కోసం ఖర్చు చేసిన త్యాగధనుడని కొనియాడారు ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పనాస ప్రసాద్, దండు లక్ష్మణ్ లు మాట్లాడుతూ ప్రస్తుత పాలకులు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా పోరాటాలను తీవ్రంచేసి సమ సమాజ నిర్మాణం కోసం కృషి చేయడమే సురవరం సుధాకర్ రెడ్డి కి మనమిచ్చే నివాళి అని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గన్నారపు రమేష్, గుండె బద్రి,సంగీ ఏలేంధర్ నాయకులు పరికిరాల రమేష్,రాజేంధర్ ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి సాంబముర్తి మనోహర్,సాల్మన్ ,తోట రాజు భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.




## వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కి.

### పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా అధ్యక్షుడు అయూబ్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ పశ్చిమ నియోజవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి- నీలిమా పెళ్ళిరోజు సందర్భంగా హన్మకొండ డీసీసీ భవన్ నందు తెలంగాణ రాష్ట్ర మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ- వరదరాజేశ్వర్ రావుతో కలిసి శాలువాతో సత్కరించి పెళ్ళిరోజు శుభాకాంక్షలు తెలియజేసిన వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ కమాలుద్దీన్, మహమూద్ పాష, శ్రీపాద సతీష్ తో పాటు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.



## ఫ్రైడే డ్రై డే సందర్భంగా ఉర్సు ప్రతాప్ నగర్ లో.

# ఆయిల్ బాల్స్ వేస్తున్న తీరును పరిశీలించిన.

### 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

నేటి రోజులలో అనేకమంది అంటువ్యాధులు ప్రబలి అనారోగ్యమునకు గురి అయ్యి ఆసుపత్రి పాలవుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని 40 వ డివిజన్ మాజీ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు ఫ్రైడే డ్రై డే కార్యక్రమం సందర్భంగా ఉర్సు ప్రతాప్ నగర్ కరీమాబాద్ వాటర్ ట్యాంక్ ప్రాంతాలలో వరంగల్ మహానగర పాలక సంస్థ మలేరియా విభాగం హెల్త్ అసిస్టెంట్ శివకుమార్ ఆధ్వర్యంలో ఆయిల్ బాల్స్ వేస్తున్న పనితీరును కార్పొరేటర్ మరుపల్ల రవి పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేసినారు మాజీ కార్పొరేటర్ మరుపల్ల రవి మాట్లాడుతూ తమ ఇంటి పరిసరాలతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఖాళీ స్థలాలలో పేరుకుపోయిన మురుగునీరు వర్షపు నీరునిల్వ ఉండటం వలన దుర్గంధంతో పాటు దోమలు పుట్టుక వచ్చి ప్రజలకు హాని చేకూరుతుందన్నారు ఖాళీ స్థలాల యజమానులు మురుగునీరు వర్షపు నీరు నిల్వ ఉండకుండా స్థలాన్ని సమాంతరం చేసుకోవాలని కోరీ నారు ఆయిల్ బాల్స్ వేసే కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ శివకుమార్, సిబ్బంది ప్రదీప్ కుమార్, రాజు స్థానికులు ఇల్లందుల శేఖర్, ఇల్లందుల సుజాత, మాటేటి రజిత లు ఉన్నారు.



# ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఘనంగా సోయాబుల్లాఖాన్ వర్ధంతి

### సోయబుల్లాఖాన్ సేవలు మరువలేనివి

### టిడబ్ల్యూజేఎఫ్ హెచ్ నేతలు నానబాల, అర్వపల్లి

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి ఆగస్టు22:**





నిరంకుశత్వంపై అక్షరాన్నే ఆయుధంగా మలిచి, నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడిన అసమాన కలం యోధుడు షహీద్ షోయబుల్లా ఖాన్. హైదరాబాద్ సంస్థానాన్ని భారత యూనియన్‌లో విలీనం చేయాలని, ప్రజాస్వామ్య పాలన రావాలని కోరుతూ తన రచనల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చిన ధీర జర్నలిస్టుగా ఆయన చరిత్రలో నిలిచిపోయారని టి డబ్ల్యూ జె ఎఫ్ హెచ్ జిల్లా అధ్యక్షు కార్యదర్శులు నాన్న బాల రామకృష్ణ, అర్వపల్లి నగేష్ లు అన్నారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో షోయబుల్లా ఖాన్ వర్ధంతిని నిర్వహించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలోని సుబ్లేడు గ్రామానికి చెందిన షోయబుల్లా ఖాన్ సమాజం పట్ల అవగాహనతో బొంబాయిలో ఇంటర్మీడియట్ వరకు చదువుకున్న ఆయన హైదరాబాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో బీ.ఏ తో పాటు జర్నలిజం విద్యను అభ్యసించారని అన్నారు. మంచి ఉద్యోగం పొందే అవకాశాలు ఉన్నప్పటికీ నిరంకుశ పాలనను ప్రశ్నించేందుకు జర్నలిజాన్ని తన వృత్తిగా ఎంచుకున్నారని జాతీయ భావాలను ప్రోత్సహిస్తున్న ‘తేజ్’ ఉర్దూ వారపత్రికలో సబ్ఎడిటర్‌గా చేరిన షోయబుల్లా ఖాన్ నిజాం పాలకులు, వారి అనుచరులైన భూస్వాములు, రజాకారులు ప్రజలపై సాగిస్తున్న దురాగతాలను తన రచనల ద్వారా ఎండగట్టారని, ఆయన రచనలు నిజాం పాలకులకు ఆగ్రహం తెప్పించడంతో ‘తేజ్’ పత్రిక నిషేధానికి గురైందని అన్నారు. స్వయంగా జాతీయ భావాలతో కూడిన పత్రికను ప్రారంభించాలని నిర్ణయించుకున్న, షోయబుల్లా ఖాన్ తన తల్లి, భార్య నగలను విక్రయించి వచ్చిన డబ్బుతో, బూర్గుల రామకృష్ణారావు ఇంటిని అద్దెకు తీసుకుని ‘ఇమ్రోజ్’ అనే ఉర్దూ దినపత్రికను ప్రారంభించారని నిజాం నిరంకుశత్వం, రజాకారుల మతదురహంకారం, ప్రజలపై జరుగుతున్న దాడులను ఆయన తన సంపాదకీయాలు, కథనాల ద్వారా తీవ్రంగా విమర్శించారు.దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ హైదరాబాద్ సంస్థానాన్ని భారత యూనియన్‌లో విలీనం చేయడానికి నిజాం నిరాకరించాడు. ఈ పరిస్థితుల్లో హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనం కావాలని షోయబుల్లా ఖాన్ ‘ఇమ్రోజ్’ ద్వారా బలంగా డిమాండ్ చేశారని వారు చెప్పారు. జాతీయ ప్రయోజనాల దృష్ట్యా హైదరాబాద్ భారత యూనియన్‌లో విలీనం కావాల్సిన అవసరాన్ని వివరిస్తూ, ఆయన అనేక సంపాదకీయాలు రాశారు. హైదరాబాద్ ప్రజల్లో ఎక్కువమంది ఉర్దూ చదువుకున్నవారు కావడంతో ‘ఇమ్రోజ్’ రచనలు ప్రజలు, మేధావులపై గణనీయమైన ప్రభావం చూపాయి.1948 జనవరి 29న ‘ఇమ్రోజ్’లో ప్రచురించిన ‘పగటి ప్రభుత్వం--రాత్రి ప్రభుత్వం’ అనే సంపాదకీయం షోయబుల్లా ఖాన్ ధైర్యసాహసాలకు నిదర్శనంగా నిలిచింది. ఆయన రచనలు నిజాం ప్రభుత్వానికి, రజాకారులకు తీవ్ర ఆగ్రహాన్ని కలిగించాయని వారన్నారు. ఖాసిం రజ్వీ బెదిరింపులు వచ్చినప్పటికీ ఖాన్ అంత మాత్రం ఖాదర్ చేయలేదని అన్నారు.షోయబుల్లా ఖాన్ పై రజాకార్ల నాయకుడు ఖాసిం రజ్వీ నుంచి బెదిరింపులు వచ్చాయి. అయినప్పటికీ ఆయన తన రచనా పోరాటాన్ని ఆపలేదు. అన్యాయం ఎక్కడ జరిగినా అక్కడికి వెళ్లి వాస్తవాలను వెలుగులోకి తెచ్చారు.1948 ఆగస్టు 19న నిజాం వ్యతిరేకంగా వార్తలు, వ్యాసాలు రాస్తే చేతులు నరికేస్తామని, ఖాసిం రజ్వీ బహిరంగంగా హెచ్చరించినట్లు, చారిత్రక కథనాలు పేర్కొంటున్నాయి. అయితే షోయబుల్లా ఖాన్ మాత్రం వెనక్కి తగ్గలేదు. సత్యం కోసం పోరాడుతూ ప్రాణాలు కోల్పోవడం కూడా గర్వించదగ్గ విషయమేనని ఆయన ధైర్యంగా ప్రకటించారు. ఖాన్ వారి బెదిరింపులకు ఎంత మాత్రం బెదరకపోవడంతో చివరికి దారుణాచ దారుణంగా నిజాం నవాబ్ పాలకులు దారుణ హత్యకు ఒడి కట్టారన్నారు. ఆయన మరణం నేటి జర్నలిజం సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తుందని వారి ఆశయాలను ముందుకు తీసుకుపోవాలని ప్రతి జర్నలిస్టుకు వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ హెచ్-2843 కోశాధికారి వేములకొండ రమేష్, నేషనల్ కౌన్సిల్ మెంబర్ ఎలుగోటి వెంకట్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ నల్లా రాకేష్ రెడ్డి, టీబీజేఏ జిల్లా కార్యదర్శి కాసోజు శ్రీధర్, వీడియో గ్రాఫర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు అమరబోయిన ఉపేందర్, టిడబ్ల్యూజేఎఫ్ నగర అధ్యక్షులు గంటేల కుమార్, కార్యదర్శి కప్పల మధు గౌడ్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్, కిరణ్ కుమార్, గుజ్జు గోపాలకృష్ణ, చిన్నంశెట్టి రాంబాబు, పాగా యోనా, మేకల రవి, మొగిలి నాగేశ్వరరావు, షేక్ మీరా, ఎలిశెట్టి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జీజీహెచ్?లో నవజాత శిశువు మృతి

## వైద్యుల నిర్లక్ష్యం బంధువుల ఆందోళన

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జిల్లా ఆస్పత్రిలో మరొక ప్రాణం ప్రపంచాన్ని చూడకుండానే కన్ను మూసింది. నవజాత శిశువు మృతికి వైద్యుల నిర్లక్ష్యమేనని ఆరోపిస్తూ బంధువులు ఆందోళనకు దిగారు. డీఎస్పీ మధుసూదన్ ఆధ్వర్యంలో బందోబస్తును పర్యవేక్షిస్తున్నారు. లింగంపేట మండలం ఎక్కపల్లి తండాకు చెందిన సరిచంద్?కు తాడ్వాయి మండలం నందివాడకు చెందిన స్వరూపతో 15 నెలల క్రితం వివాహమైంది. మెదటి కాన్పు కావడంతో పురిటి నొప్పులతో కామారెడ్డి జీజీహెచ్?కు శుక్రవారం ఉదయం వచ్చారు. అయితే నొప్పులు ఎక్కువగా ఉన్నాయని, ఆపరేషన్ చేయాలని కుటుంబ సభ్యులు వైద్యులను కోరారు. సాధారణ డెలివరీ అవుతుందని వైద్యులు జాప్యం చేయడంతో ఖచ్చితంగా ఆపరేషన్ చేయాలని కుటుంబ సభ్యులు పట్టుబట్టారు. దాంతో మీరే చేయండి ఆపరేషన్, మాకు తెలియదా.. ఏం చేయాలో కూడా మాకు చెప్తారా అంటూ సిబ్బంది బాధిత కుటుంబ సభ్యులపై దురుసుగా ప్రవర్తించారని కుటుంబ సభ్యులు తెలిపారు. అయినప్పటికీ ఆపరేషన్ చేయకుండా శనివారం ఉదయం వరకు వేచి చూసి ఆపరేషన్ చేయగా మృతి చెందిన మగబిడ్డ జన్మించాడని వాపోయారు. తమ ఇంటి వారసుడిని వైద్యులు పొట్టన పెట్టుకున్నారని, బిడ్డ చనిపోయిన విషయం కూడా తమకు చెప్పలేదని ఆరోపించారు. కాగా మృతి చెందిన మగ శిశువును పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. పోస్టుమార్టం గది వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ విషయమై ఆస్పత్రి సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లును వివరణ కోరగా సదరు గర్భిణి ఆస్పత్రికి రక్త హీనతతో వచ్చిందని, దాంతో వైద్యులు రక్తం కూడా ఎక్కించారన్నారు. ఇవాళ ఆపరేషన్ చేస్తుండగా రక్తం తక్కువ ఉండటంతో కడుపులో ఉన్న బాబు ఊపిరి పీల్చుకోలేక ఇబ్బంది పడ్డాడని, వైద్యులు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోయిందన్నారు. దీనిపై అంతర్గత ప్రైమరీ ఎంక్వైరీ కమిటీ వేసి విచారణ జరుపుతామన్నారు. సిబ్బంది దురుసుగా మాట్లాడిన విషయంపై విచారణ చేస్తామన్నారు.





# గిరిజనుల పోడు భూముల్లో బలవంతపు ప్లాంటేషన్ ఆపాలి

## జిల్లా ఫారెస్ట్ కార్యాలయం ముట్టడి

## పోడు రైతుల జోలికొస్తే తీవ్ర పరిణామాలు

## సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్

## వ్యాకాస జిల్లా కార్యదర్శి కొత్త నరసింహులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఫారెస్ట్ కార్యాలయం ముట్టడి గిరిజనుల్లో భూముల్లో అక్రమ ప్లాంటేషన్ వెంటనే ఆపాలని ధర్నాలో మద్దతుగా పాల్గొని సిపిఎం జిల్లా కార్యదర్శి కే. చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. వారసత్వంగా కబ్జాలో ఉంటున్న భూముల్లో బక్కపల్సని డబ్బులు లేని గిరిజన రైతు భూములను బలవంతంగా అధికారులు గుంజుకుంటున్నారని ఆయన విమర్శించారు. ముట్టడి అనంతరం ఫారెస్ట్ అధికారులు బలవంత ప్లాంటేషన్ ఆపేస్తామని హామీ ఇచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మోహన్, నాయకులు సుభాష్, రమేష్, గణేష్, సీట్యా కమల, సరోజ, శారద తదితరులు పాల్గొన్నారు





# కాక్రోచ్ జనతా పార్టీ బృందంపై భౌతిక దాడి ఖండనార్హం

## - ఏపిసిసి మీడియా ఛైర్మన్ డా.తులసిరెడ్డి

**నీలగిరి వార్త**

కాక్రోచ్ జనతా పార్టీ బృందంపై బిజెపి శ్రేణులు భౌతిక దాడులు చేయడం ఖండనార్హం అని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డా.తులసిరెడ్డి అన్నారు. స్కూల్ టీక్ కరో భాగంగా రాజస్థాన్ లోని జైపూర్ లో ఉన్న రాంపరా, కన్వార్ పురా గ్రామంలో సర్కార్ బడి తనిఖీలకు ఆ పార్టీ బృందం సభ్యులు, పార్టీ సహ వ్యవస్థాపకుడు అశుతోష్ రంకా పోయారన్నారు. స్థానిక బిజెపి నాయకులు వీరిపై దాడి చేయడం, చొక్కాలు చింపడం, వాహనాలను, మొబైల్ ఫోన్లు ధ్వంసం చేయడం, మహిళలపై బురదచల్లడం, అసభ్యంగా దూషించడం అమానుషం అన్నారు. బిజెపి నాయకుల అసహనం, అభద్రతా భావానికి ఈ దుశ్చర్య ఒక నిదర్శనమన్నారు. ఇలాంటి అప్రజాస్వామిక చర్యలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని తులసిరెడ్డి వెల్లడించారు.

# విద్యార్థుల భద్రత ప్రతి ఒక్కరి సామూహిక బాధ్యత










## జిల్లా రవాణా అధికారి సంతోష్ కుమార్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జిల్లాలో ఆటో రిక్షాలు మరియు ఇతర వాహనాల ద్వారా ప్రయాణించే విద్యార్థుల భద్రతను ప్రధానంగా దృష్టిలో ఉంచుకొని, జిల్లా రవాణా అధికారి సంతోష్ కుమార్ ఆదేశాల మేరకు ఆటో రిక్షాలు, మినీ క్యాబ్‌లపై విస్తృత స్థాయిలో ప్రత్యేక తనిఖీలు మరియు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ తనిఖీల సందర్భంగా కామారెడ్డి ప్రాంతంలో నిబంధనలకు విరుద్ధంగా, పరిమితి కి మించి పిల్లలతో నడుస్తున్న పలు వాహనాలను గుర్తించారు. సహాయక మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు రఫీ, ఉదయ్ సంబంధిత వాహనాలను చట్టపరమైన చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా రవాణా అధికారులు మాట్లాడుతూ, విద్యార్థుల భద్రత ప్రతి ఒక్కరి సామూహిక బాధ్యత అని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలకు పంపే సమయంలో వారు సురక్షితమైన మరియు అనుమతులున్న వాహనాలలోనే ప్రయాణిస్తున్నారా అన్న విషయాన్ని తప్పనిసరిగా పరిశీలించాలని సూచించారు. అలాగే రహదారి భద్రతా నియమాలను కచ్చితంగా పాటిస్తూ రవాణా శాఖకు పూర్తి సహకారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జిల్లా వ్యాప్తంగా ఇలాంటి ప్రత్యేక తనిఖీలు నిరంతరంగా కొనసాగుతాయని అధికారులు తెలిపారు.

# సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

## ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాసరావు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

సైబర్ మోసాలకు గురికాకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాసరావు సూచించారు. శనివారం సదాశివనగర్ మండలంలోని పద్మాజివాడి గ్రామంలో సైబర్ నేరా నివారణ, రోడ్డు ప్రమాదాల నియంత్రణ, గంజాయి మరియు డ్రగ్స్ నిర్మూలనపై పోలీసుల ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ, గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్‌కు స్పందించవద్దని, అనుమానాస్పద లింకులను ఓపెన్ చేయవద్దని సూచించారు. సైబర్ నేరగాళ్లు ఫోన్ కాల్స్ ద్వారా మాయమాటలు చెప్పి వ్యక్తిగత వివరాలు, బ్యాంకు ఖాతా సమాచారం, ఓటీపీ తదితర వివరాలను సేకరించి మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయాలని కోరారు. ఎవరైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాలని సూచించారు. మోసం జరిగిన వెంటనే ఫిర్యాదు చేయడం ద్వారా డబ్బును నిలిపివేసే అవకాశం ఉంటుందని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని అన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, వాహనాలను అతివేగంగా నడపకుండా జాగ్రత్తగా ప్రయాణించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ వినియోగించడం వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని కోరారు. యువత గంజాయి, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని డీఎస్పీ సూంచారు. చెడు అలవాట్లకు బానిస కాకుండా మంచి అలవాట్లను అలవర్చుకుని తమ భవిష్యత్తును బంగారుమయం చేసుకోవాలని తెలిపారు. గ్రామాల్లో నిర్వహించే పండుగలు, వేడుకలను ప్రజలందరూ ప్రశాంతంగా, సోదరభావంతో జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సదాశివనగర్ సీఐ బి. సంతోష్ కుమార్, ఎస్సై ఎం. పుష్పరాజ్, సర్పంచ్ లోకోటి సుబ్బారావు, ఉపసర్పంచ్ రాజశేఖర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరెడ్డి, సైబర్ క్రైమ్ వారియర్ సంజయ్ కుమార్, వార్డు సభ్యులు, వీడీసీ పాలకవర్గ సభ్యులు, విద్యార్థులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





# కామారెడ్డిలో జిల్లా యువజన కాంగ్రెస్ సమీక్ష సమావేశం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**




కామారెడ్డి పట్టణంలో జిల్లా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఇంచార్జ్ ఖలీద్ అహ్మద్ హాజరుకాగా, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి అధ్యక్షత వహించారు. సమావేశంలో జిల్లాలో యువజన కాంగ్రెస్ సంస్థాగత బలపేతం, యాప్‌లో గ్రామ కమిటీల ఏర్పాటు, సభ్యత్వ నమోదు, పార్టీ కార్యక్రమాలను గ్రామస్థాయికి తీసుకెళ్లడం తదితర అంశాలపై విస్తృతంగా సమీక్షించారు. ఈ సందర్భంగా *జ యాప్ ద్వారా గ్రామ కమిటీలను త్వరితగతిన పూర్తి చేసి, పార్టీ కోసం కష్టపడి పనిచేస్తున్న యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు నామినేటెడ్ పోస్టుల్లో అధిక ప్రాధాన్యత కల్పించాలని నాయకులు కోరారు. గ్రామస్థాయి నుంచి పార్టీ కోసం పనిచేస్తున్న యువతకు గుర్తింపు, అవకాశాలు కల్పించడం ద్వారా యువజన కాంగ్రెస్ మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. ముఖ్య అతిథి ఖలీద్ అహ్మద్ మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ నాయకులు సమన్వయంతో పనిచేసి గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. ప్రతి గ్రామంలో యువజన కాంగ్రెస్ కమిటీలను ఏర్పాటు చేసి, యువతను పెద్ద సంఖ్యలో పార్టీతో అనుసంధానం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం నిరంతరం పనిచేస్తున్న యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు తగిన గుర్తింపు, అవకాశాలు కల్పించేలా కృషి చేస్తామని తెలిపారు. యాప్‌లో గ్రామ కమిటీల ఏర్పాటును పూర్తి చేసి, పార్టీ సంస్థాగత బలోపేతానికి ప్రాధాన్యత ఇస్తామని అన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ అధ్యక్షులు శ్రీనివాస్,సర్దార్ పార్టీ పట్టణ అధ్యక్షులు సందీప్, మండల, పట్టణ మరియు గ్రామస్థాయి యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు మహమ్మద్ ఇలియాస్ జన్మదిన వేడుకలు






## సేవా కార్యక్రమాలతో జన్మదిన వేడుకలు నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి పట్టణంలో తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ తనయుడు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు మహమ్మద్ ఇలియాస్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఐరేని సందీప్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం నియోజకవర్గ కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించిన ఈ వేడుకలు ఉత్సాహభరితంగా సాగాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ కేక్‌ను కట్ చేసి ఇలియాస్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఇలియాస్ ప్రజా సేవలో మరింత ముందుకు సాగాలని, యువతకు ఆదర్శంగా నిలుస్తూ రాజకీయ, సామాజిక రంగాల్లో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

### రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ

జన్మదిన వేడుకలను కేవలం సంబరాలకే పరిమితం చేయకుండా సేవా కార్యక్రమాలతో నిర్వహించారు. అనంతరం కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన కాంగ్రెస్ నాయకులు అక్కడ చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. రోగుల ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని వారికి ధైర్యం చెప్పారు.

### వృద్ధాశ్రమంలో సేవా కార్యక్రమం

అనంతరం వృద్ధాశ్రమాన్ని సందర్శించిన నాయకులు అక్కడి వృద్ధులను ఆప్యాయంగా పలకరించారు. వారికి పాలు, పండ్లు పంపిణీ చేసి కొంత సమయం వారితో గడిపారు. వృద్ధుల ఆశీస్సులు తీసుకున్నారు.

### విద్యార్థులకు క్రీడా సామగ్రి అందజేత

కామారెడ్డి పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించిన కాంగ్రెస్ నాయకులు విద్యార్థినులకు క్రీడా ప్రోత్సాహాన్ని అందించారు. పాఠశాలకు ఖో–ఖో పోల్స్, వాలీబాల్ సామగ్రితో పాటు ఇతర స్పోర్ట్స్ మెటీరియల్ అందజేశారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, క్రీడల ద్వారా శారీరక దారుఢ్యంతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని నాయకులు సూచించారు.

### భిక్కనూరులో 55 యూనిట్ల రక్తదానం

జన్మదిన వేడుకల్లో భాగంగా భిక్కనూరు



మండల కేంద్రంలో కూడా సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని దాదాపు 55 యూనిట్ల రక్తదానం చేశారు. రక్తదానం ద్వారా అత్యవసర సమయంలో ప్రాణాలను కాపాడేందుకు సహకరించవచ్చని, యువత సేవా కార్యక్రమాల్లో మరింత చురుకుగా పాల్గొనాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, మహమ్మద్ ఇలియాస్ జన్మదినాన్ని ప్రజలకు ఉపయోగపడే విధంగా సేవా కార్యక్రమాలతో నిర్వహించడం ఆనందంగా ఉందని అన్నారు. పేదలు, రోగులు, వృద్ధులు, విద్యార్థులకు అండగా నిలవడం కాంగ్రెస్ పార్టీ సేవా స్ఫూర్తిలో భాగమని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, విద్యార్థులు, యువత తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజా బహదూర్ వెంకటరామిరెడ్డి జయంతి సందర్భంగా కామారెడ్డిలో ఘన నివాళులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

రాజా బహుదూర్ వెంకటరామిరెడ్డి జయంతి సందర్భంగా శ్రీ ప్రసన్నాంజనేయ రెడ్డి సంఘం ఆధ్వర్యంలో కామారెడ్డిలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాజా బహుదూర్ వెంకటరామిరెడ్డి తెలంగాణ సమాజానికి చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. విద్య, సామాజిక అభ్యున్నతి, ప్రజా సేవా రంగాల్లో ఆయన చేసిన కృషి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. సమాజ అభివృద్ధి కోసం ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. రాజా బహుదూర్ వెంకటరామిరెడ్డి జయంతి సందర్భంగా కామారెడ్డిలో విగ్రహ ప్రతిష్ట జరపాలని శ్రీ ప్రసన్నాంజనేయ రెడ్డి సంఘ కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించినారు. కామారెడ్డి ప్రజా ప్రతినిధులు, వ్యాపారవేత్తలు, ప్రజలు, వివిధ రెడ్డి సంఘాల సభ్యులు సహకరించాలని కోరడమైనది.
ఈ కార్యక్రమంలో ప్రసన్నాంజనేయ రెడ్డి సంఘం అధ్యక్షులు ఎస్. లక్ష్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి పి. రామచంద్ర రెడ్డి, ఉపాధ్యక్షులు గుండ్రెడ్డి హనుమంత్ రెడ్డి, సలహాదారులు మల్లేష్ మోహన్ రెడ్డి , కార్యదర్శులు సాయిబాబు రెడ్డి, సంతోష్ రెడ్డి , గుర్రం తినాలి గుర్రం శ్రీనివాస్ రెడ్డి మరియు రెడ్డి సంఘం సభ్యులు పాల్గొని రాజా బహుదూర్ వెంకటరామిరెడ్డి కి ఘన నివాళులు అర్పించారు.



# సింగరేణిలో బారా ఖూన్ మాఫ్..

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**




సింగరేణి సంస్థ అధినేత సి అండ్ ఎండీ డాక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్, డైరెక్టర్ పి అండ్ ఏ గౌతం పొట్రూ ఇరువురు అధికారులు సింగరేణి సంస్థలో నూతన మార్పులకు శ్రీకారం చుడుతున్నారు. 2002 బ్యాచ్ సీనియర్ ఐఏఎస్ అధికారి జ్యోతి బుద్ధ ప్రకాష్ అత్యున్నత స్థాయిలో సేవలు అందించి ఈ ఏడాది సింగరేణి సంస్థ సి అండ్ ఎండీగా బాధ్యతలు చేపట్టారు. 2015 బ్యాచ్ ఐ.ఏ.ఎస్ అధికారి గౌతం పొట్రూ పలు జిల్లాలలో కలెక్టర్ గా సేవలు అందించి ప్రస్తుతం ఇరువురు సింగరేణి చైతన్య రథసారథులుగా సాగుతున్నారు. బొగ్గు ఉత్పత్తి లక్ష్యంగా ప్రత్యేక దృష్టితో ముందుకు దూసుకవెళ్తున్న తరుణంలో కార్మికుల సంక్షేమం కోసం చేసే కార్యక్రమాలలో ఘననీయమైన మార్పులు కనిపించడం లేదు. సింగరేణిలో కార్మికుల సంఖ్య అధికంగా ఉందని విధులకు గైర్హాజరు అయిన వారి పై కొరడా జులిపించడం, మెడికల్ బోర్డుకు కాలదోషం పట్టడం కనిపిస్తుంది. విధుల నిర్వహణలో నిన్నటి వరకు రాజకీయ, యూనియన్ నేతలకు అవకాశం ఇవ్వని ఈ ఇరువురు అధికారులు తీరుతెన్నులకు కొలమానం అవసరం లేదని చెప్పిన కార్మికులు ఏరియా స్థాయిలో రాజకీయ జోక్యం రోజురోజుకు పెరుగుతుందని అంటున్నారు. ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకుని ఇటీవల కొందరికి సర్ఫెస్ విధులు కేటాయించాలని జీఎం లను తీవ్రస్థాయిలో ఒత్తిడి చేయడం జరుగుతుందని అన్నారు. ఏరియా స్థాయి నుండి విజిలెన్స్ అధికారులు, కార్పొరేట్ స్థాయి వరకు కొందరు కార్మికులు, ఉద్యోగులు దేశద్రోహానికి పాల్పడుతున్నారని ఆరోపించడం విశేషం. సింగరేణి కోల్ బెల్ట్ లో గని కార్మిక హక్కుల కోసం 1981, 1982 సమయంలో బెల్లంపల్లి, మందమర్రి, రామకృష్ణాపూర్, శ్రీరాంపూర్, గోదావరిఖని ప్రాంతాల నుండి మొదలైన సికాస సింగరేణి కార్మిక సమాఖ్య అనంతరం నిషేధిత జాబితాలోకి చేరింది. మొదట కార్మికుల న్యాయమైన హక్కుల కోసం మొదలై రానురాను బెదిరింపులు, అక్రమ వసూళ్లు, అధికారులు, ఉద్యోగులు, యూనియన్ నాయకులు, సామాన్యుల హత్యలతో అప్పటి ప్రభుత్వాలకు సమస్యగా మారింది. ఈ నేపథ్యంలో సుమారు ఎనభై మందికి పైగా సికాస ఉద్యమకారులు వివిధ ఎన్కౌంటర్ లలో హతం అయ్యారు. సింగరేణిలో సికాస కాకుండ ఆదిలాబాద్, ఖమ్మం, కరీంనగర్, వరంగల్ జిల్లాలకు చెందిన మరికొన్ని నక్సల్ గ్రూపులకు సంబంధించి ఎన్కౌంటర్ లలో మృతి చెందిన నక్సల్స్ కుటుంబాలకు చెందిన వారు, వారి బంధువులు పెద్ద సంఖ్యలో ఉండగా వారిలో కొందరు గడిచిన రెండు దశాబ్దాలుగా ఉద్యమాన్ని సరుకుగా వ్యాపారంగా చేసుకున్నారు. గనిలో విధులు నిర్వహించేవారు కార్యాలయంలో ఫ్యాన్ ల కింది పనులు చక్కబెడుతూ స్థానిక ప్రజాప్రతినిధులను గుప్పెట్లో పెట్టుకొని పైరవీలతో కోల్ బెల్ట్ లోని అన్ని రంగాలలో చక్రం తిప్పుతున్నారు. ప్రజావ్యతిరేక పనులు చేసే రాజకీయ నాయకులను టార్గెట్ చేసినట్లు ప్రజలముందు ప్రదర్శన చేసుకుంటూ మావోయిస్టుల పేరుతో కరపత్రాలు, గోడ పత్రాలు వేసి సదురు రాజకీయ నాయకులను హెచ్చరిస్తూ ప్రత్యేక గన్ మెన్ల భద్రత కల్పించడం కోసం ఇన్నేళ్ళు కరపత్రాలను ఆయుధంగా మార్చుకున్నారు. అధికారంలో ఉన్న రాజకీయ నాయకులకు సలహాదార్లుగా, సమీప వ్యక్తులుగా ఉంటూ ప్రజల సమస్యల గురించి మాట్లాడే కొందరు సో కాల్డ్ మేధావులు చేసే కార్యక్రమాలకు ఆర్థిక సహాయం అందిస్తూ జిల్లా తాలూకా నుంచి ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయం వరకు సంబంధాలు ఏర్పరచుకున్నారు. కోల్ బెల్ట్ లో నాలుగు వ్యవస్థలను హస్తగతం చేసుకొని తమకు అడ్డు అనుకునే వారిపై తప్పుడు ప్రచారం చేయడం పరపతి దిగజార్చడం, వ్యక్తిగత వివరాలను, సంభాషణల రికార్డులను మండలం స్థాయి అధికారులు, ఉద్యోగుల నుండి జిల్లా స్థాయిలో ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల వరకు చేరవేయడం అందుకోసం ప్రభుత్వ కార్యాలయల ఉద్యోగులను ఉద్యమం పేరుతో సానుభూతితో వాడుకోవడం లేదా కులం మతం అంటూ పనులు చేయించుకోవడం జరుగుతుంది. గని కార్మికులకు అత్యవసర పరిస్థితుల్లో కొద్దిగా కనికరం చూపని అధికారులు మావోయిస్టు ఉద్యమాల పేరుతో, ఉద్యమకారుల బంధు బలగం అంటూ పనులు చేయకుండా పని సమయంలో కడుపులో చల్ల కదలకుండా ఉన్న వారి పట్ల ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని యువ కార్మికులు రగిలిపోతున్నారు. కోల్ బెల్ట్ లో అసమానతలు పుట్టిస్తూ ఆగ్రహజ్వాలలకు ఆద్యం పోస్తూ తిరిగి వారే ఆ జ్వాలల పై కాస్తంత నీరు చల్లుతూ ఆర్గనైజ్డ్ క్రైమ్స్ హబ్ గా మార్చిన తీరుకు ప్రాణం పోసింది మావోయిస్టుల ఉద్యమం తప్ప మరొక్కటి కాదు. ఆకాశానికి ఎత్తిన తుపాకీతో రాజ్యాధికారం సాధించాలని ప్రజల కోసం ఉద్యమం అంటూ అడవి బాట పట్టిన వారు తిరిగి తమ ఇళ్లకు రావడం రక్తపాతానికి ముగింపు పలకడం ఎంతో గొప్ప విషయం కాగా లొంగిపోయిన మావోయిస్టులతో ఇక అంత అయిపోయింది బారా ఖూన్ మాఫ్ అనుకుంటున్న సమయంలో ఆర్గనైజ్డ్ క్రైమ్స్ హబ్ కేంద్రంగా జరుగుతున్న అరాచకాలతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మునుముందు మరో సవాల్ ఎదుర్కోవడం జరగదంటారా?..

# అహంకారం వద్దు – హైకోర్టు న్యాయమూర్తి నగేష్ భీమపాక..







**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

సమాజంలో తోటి వారిని గౌరవించుకుంటూ సంతోషంగా బ్రతకాలని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా పరిపాలన న్యాయమూర్తి నగేష్ భీమపాక అన్నారు. శనివారం మందమర్రి పట్టణంలో కోర్ట్ ఆఫ్ జూనియర్ సివిల్ జడ్జ్ కమ్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా న్యాయమూర్తి నగేష్ భీమపాక హాజరయ్యారు. మంచిర్యాల, కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు ఎ.వీరయ్య, శారదా దేవి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మంచిర్యాల జిల్లా రెండవ అదనపు సీనియర్ సివిల్ జడ్జ్, మందమర్రి కోర్ట్ ఆఫ్ జూనియర్ సివిల్ జడ్జ కమ్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు ఇంచార్జ్ జడ్జ్ కె.నిరోష, రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా, మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ, మంచిర్యాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొత్త సత్తయ్య పాల్గొన్నారు. న్యాయమూర్తి నగేష్ భీమపాక గౌరవ వందనం స్వీకరించి మొక్కలు నాటిన అనంతరం మతాల పెద్దల సమక్షంలో కోర్టు భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా పరిపాలన న్యాయమూర్తి మాట్లాడుతూ కోర్టు భవనాన్ని ప్రారంభించే కార్యక్రమాన్ని పండుగలా జరుపుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. ప్రతి ఒక్కరూ పక్కవారిని గౌరవించాలని, సమాజంలో గొడవలకు, కేసుల నమోదుకు మనలోని అహం ప్రధాన కారణమని, ప్రతి ఒక్కరు ఒక్క క్షణం ప్రశాంతంగా ఆలోచిస్తే ఎలాంటి గొడవలకు అవకాశం ఉండదని తెలిపారు. మన ధర్మాలు, గ్రంథాల ప్రకారం ప్రజలలో శాంతి లేకపోవడమే శాంతి భద్రతల విఘాతానికి ప్రధాన కారణమని, ప్రతి ఒక్కరూ సోదర భావంతో మెలగాలని తెలిపారు. న్యాయస్థానాలలో కేసులలో వాయిదా కాలాన్ని తగ్గించి త్వరగా పరిష్కరించే విధంగా కృషి చేయాలని తెలిపారు. ప్రజలు చిన్న చిన్న విషయాలను పట్టించుకోకుండా అందరితో స్నేహభావంతో మెలగాలని, చైతన్యవంతంగా, శక్తివంతంగా, ఆనందంగా బ్రతకాలని తెలిపారు. సింగరేణి కార్మికుల గురించి మాట్లాడుతూ చీకటిలో భూమి పొరల్లో చెమటోడ్చి కష్టపడి దేశానికి వెలుగులు నింపుతున్నారని, వారి శ్రమ గుర్తించదగినదని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మందమర్రి, బెల్లంపల్లి పట్టణాలలో కోర్టు భవనాలను ప్రారంభించడం ద్వారా కేసుల పరిష్కారం మరింత వేగవంతం అవుతుందని తెలిపారు. జిల్లాలో అవసరమైన న్యాయస్థానాలు, న్యాయమూర్తులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, ప్రభుత్వ ప్లీడర్లు, అందుబాటులో ఉన్నారని, కేసుల పరిష్కారంలో తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ముందుగా మందమర్రి మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకుని న్యాయమూర్తి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయస్థానాల అధికారులు, సిబ్బంది, బార్ అసోసియేషన్ ప్రతినిధులు, సంబంధిత అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆసరా పింఛన్ మంజూరు చేసి కుటుంబాన్ని ఆదుకోండి

## జనసేన నేత మామిడి సాయిలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం సదాశివ నగర్ మండల్ కల్వరాల గ్రామానికి చెందిన కమ్మరి వెంకటస్వామి కి ఆసరా పింఛన్ మంజూరు చేసి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని జనసేన పార్టీ ఎల్లారెడ్డి నియోజకవర్గ నాయకులు మామిడి సాయిలు కామారెడ్డి జిల్లా కలెక్టర్ ని కోరారు. వివరాల్లోకి వెళితే కల్వరాల గ్రామానికి చెందిన కమ్మరి వెంకట్ స్వామి జీవన ఉపాధి కోసం 2021 వ సంవత్సరంలో పద్మాజివాడి ఎక్స్ రోడ్లో కిరాణం షాపు నడుపుకుంటూ తమ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు పద్మాజివాడి ఎక్స్ రోడ్లో ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టడంతో అతడు ఒక్కసారిగా ఆందోళనకు గురై అనారోగ్యంతో పక్షవాతం వచ్చి ఇంటి వద్దనే ఉంటున్నాడు. అతనికి ఇద్దరు కుమార్తెలు ఒక కొడుకు ఉన్నాడు . ఉపాధి లేక పెద్ద కుమార్తెను పై చదువులు చదివించలేక ఇంటి దగ్గరే ఉంటుంది, గత మూడు సంవత్సరాలుగా ఆసరా పెన్షన్ కోసం ఎన్నిసార్లు దరఖాస్తు పెట్టుకున్న అధికారులు మాత్రం స్పందించడం లేదు. ఈ విషయం తెలుసుకున్న జనసేన పార్టీ నాయకుడు మామిడి సాయిలు కమ్మరి వెంకటస్వామి ఇంటికి వెళ్లి పరామర్శించి అతనికి ధైర్యం చెప్పి ఆసరా పింఛను కోసం జిల్లా కలెక్టర్ ని సంప్రదించి వెంకటస్వామికి న్యాయం చేపిస్తానని హామీ ఇచ్చి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. జనసేన పార్టీ నాయకుడు మామిడి సాయిలు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా ఆసరా పింఛన్ రాకపోవడం చాలా బాధాకరమని ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి వెంకటస్వామికి న్యాయం చేసి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని కలెక్టర్ ని విజ్ఞప్తి చేశారు.



# రాకా సినిమా కోసం ప్రత్యేక ప్రపంచం సృష్టి

## సినిమా షూటింగ్‌ను సందర్శించిన

# మంచు లక్ష్మి



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, తమిళ స్టార్ డైరెక్టర్ అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'రాకా' పై అంచనాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. అట్లీ తన గత చిత్రాలకు భిన్నంగా ఈసారి సైన్స్ ఫిక్షన్ యాక్షన్ థ్రిల్లర్ కాన్సెప్ట్‌ను ఎంచుకోవడంతో.. ఈ సినిమా ఎలా ఉండబోతుందనే ఆసక్తి అభిమానుల్లో నెలకొంది. ఇప్పటికే అల్లు అర్జున్ లుక్, అట్లీ మేకింగ్ స్టైల్ గురించి రకరకాల వార్తలు వైరల్ అవుతుండగా.. తాజాగా నటి మంచు లక్ష్మి చేసిన కామెంట్స్ సినిమాపై మరింత హైప్‌ను పెంచుతున్నాయి. ఇటీవల మంచు లక్ష్మి 'రాకా' షూటింగ్ జరుగుతున్న సెట్స్‌ను సందర్శించినట్లు తెలుస్తోంది. అక్కడ జరుగుతున్న చిత్రీకరణను చూసి తాను ఆశ్చర్యపోయానని ఆమె చెప్పుకొచ్చారు. ముఖ్యంగా సినిమా కోసం సృష్టించిన ప్రపంచం, భారీ సెట్స్, విజువల్ ఎలిమెంట్స్ తనను ఎంతగానో ఆకట్టుకున్నాయని తెలిపారు. ఇప్పటివరకు తాను చూడని ఒక కొత్త ప్రపంచాన్ని అక్కడ చూశానని మంచు లక్ష్మి పేర్కొన్నారు. సినిమాలో భాగంగా కనిపించే కొన్ని జీవులు, ప్రాణుల డిజైన్లు కూడా తనను ఆశ్చర్యానికి గురిచేశాయని ఆమె వెల్లడించారు. దీంతో 'రాకా' సాధారణ యాక్షన్ సినిమా కాదనే విషయం మరింత స్పష్టమవుతోందనే చర్చ మొదలైంది. 'రాకా'ను సైన్స్ ఫిక్షన్ నేపథ్యంలో తెరకెక్కిస్తున్నట్లు ఇప్పటికే ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో మంచు లక్ష్మి చేసిన వ్యాఖ్యలు సినిమాలోని ప్రపంచం ఎలా ఉండబోతుందనే ఆసక్తిని మరింత పెంచుతున్నాయి. కొత్త తరహా విజువల్స్, భారీ యాక్షన్ సీక్వెన్సులు, ఊహకు అందని క్రియేచర్స్‌తో దర్శకుడు అట్లీ ఒక ప్రత్యేకమైన ప్రపంచాన్ని సృష్టిస్తున్నట్లు తెలుస్తోంది. అల్లు అర్జున్ పాన్ ఇండియా స్థాయిలో 'పుష్ప' సినిమాతో సొంతం చేసుకున్న క్రేజ్‌కు తగ్గట్టుగానే ఈ ప్రాజెక్ట్‌ను మరింత భారీ స్కేల్‌లో రూపొందించేందుకు మేకర్స్ ప్రయత్నిస్తున్నారని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అల్లు అర్జున్, అట్లీ కలిసి ఎలాంటి విజువల్ వండర్‌ను సృష్టించబోతున్నారో తెలియాలంటే సినిమా విడుదల వరకు వేచి చూడాల్సిందే. ప్రస్తుతం మాత్రం మంచు లక్ష్మి వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతూ 'రాకా'పై అంచనాలను మరో స్థాయికి తీసుకెళు_న్నాయి.

# నా అన్నయ్యే నా ఏకైక హీరో



తెలుగు చిత్రసీమకు మెగాస్టార్‌గా కోట్లాది అభిమానుల గుండెల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా సినీ ప్రముఖులు, రాజకీయ నాయకులు, అభిమానుల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ప్రత్యేక రోజున జనసేన అధినేత, ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తన అన్నయ్య చిరంజీవితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ హృదయాన్ని హత్తుకునే ఎమోషనల్ పోస్ట్‌ను సోషల్ మీడియాలో పంచుకున్నారు. చిన్ననాటి నుంచి చిరంజీవి తనకు కేవలం అన్నయ్య మాత్రమే కాదని, ఎప్పటికీ తన హీరోనే అని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. చిరంజీవి కళాశాల చదువుల కోసం నర్సాపూర్ వెళ్లిన రోజులను గుర్తు చేసుకుంటూ, వేసవి సెలవుల్లో ఆయన ఇంటికి రావడం తమ కుటుంబానికి పండగలా ఉండేదని తెలిపారు. తిరిగి చదువుల కోసం వెళ్లిపోయినప్పుడు ఇంట్లో ఒక వెలితి కనిపించేదని, ఆయన తిరిగి వచ్చే వరకు ఆ ఆనందం ఉండేది కాదని భావోద్వేగంగా రాశారు. తన పాఠశాల రోజుల నుంచే అన్నయ్యపై తనకు ఎంతో గర్వం ఉండేదని పవన్ తెలిపారు. చిరంజీవి ఇంకా హీరో కాకముందే తన దృష్టిలో ఆయన హీరో అని చెప్పారు. పొడవాటి జుట్టు, బెల్‌బాటమ్ ప్యాంట్, కళ్లద్దాలు ధరించి తమ తండ్రి బుల్లెట్ బైక్ నడుపుతూ కనిపించే చిరంజీవిని చూసిన క్షణాలు ఇప్పటికీ మర్చిపోలేనివని పేర్కొన్నారు. చిరంజీవి తన కెరీర్ తొలినాళ్లలో సింగపూర్ పర్యటనకు వెళ్లి వచ్చిన సందర్భంగా తమ కోసం తెచ్చిన బహుమతులను కూడా పవన్ గుర్తు చేసుకున్నారు. పెద్ద నీలిరంగు బ్యాగ్‌లో తన కోసం తీసుకొచ్చిన చిన్న లెగో హెలికాప్టర్, రిమోట్ కార్లు, రేసింగ్ ట్రాక్, కామిక్స్, మ్యూజిక్ టేపులు, టేప్ రికార్డర్, పెర్ఫ్యూమ్‌లు వంటి బహుమతులు తన చిన్ననాటి జ్ఞాపకాలలో ప్రత్యేకంగా నిలిచిపోయాయని చెప్పారు. చిరంజీవి ఎప్పుడూ తమ ఇంటికి ఆనందాన్ని, చిరునవ్వులను తీసుకొచ్చేవారని తెలిపారు.

## అమ్మే నా ప్రపంచం.. దర్శకుడిగా మారుతున్న



తమిళనాడు సీఎం, కోలీవుడ్ స్టార్ హీరో దళపతి విజయ్ తనయుడు జేసన్ సంజయ్ ప్రస్తుతం తన తొలి సినిమా 'సిగ్మా' ప్రమోషన్స్‌తో ఫుల్ బిజీగా ఉన్నారు. సందీప్ కిషన్ హీరోగా, లైకా ప్రొడక్షన్స్ పతాకంపై తెరకెక్కుతున్న ఈ యాక్షన్ అడ్వెంచర్ చిత్రంతో ఆయన దర్శకుడిగా పరిచయమవుతున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలలో జేసన్ సంజయ్ తన కుటుంబానికి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. తన తల్లిదండ్రులు, సోదరితో ఉన్న అనుబంధం గురించి ఆయన చాలా ఓపెన్‌గా మాట్లాడారు. తన జీవితంలో అమ్మ సంగీత పాత్ర ఎంత ముఖ్యమైనదో చెబుతూ జేసన్ భావోద్వేగానికి గురయ్యారు. "మా అమ్మ నా జీవితంలో అతిపెద్ద పిల్లర్. ఆమె రోజులో 24 గంటలూ నన్ను, మా చెల్లెలి గురించే ఆలోచిస్తూ ఉంటుంది. ఒకరోజు నేను ఆమెకు ఫోన్ చేయడం మర్చిపోతే చాలు, వెంటనే ఆమె నాకు రీచ్‌అవుట్ అయి 'ఈరోజు ఏం జరిగింది? అంతా బానే ఉందా?' అని ఆరా తీస్తుంది" అంటూ అమ్మ ప్రేమ గురించి చెప్పుకొచ్చారు. అలాగే తన తల్లిదండ్రుల గురించి మాట్లాడుతూ.. అమ్మ, నాన్నల దగ్గర కొన్ని విషయాలు పంచుకోవడానికి తాను కొంచెం భయపడతానని, ఎందుకంటే ఆ తరహా ఫ్రీ స్పేస్ వాళ్ళు తనకు చిన్నప్పుడు ఇవ్వలేదని నవ్వుతూ చెప్పారు. అయితే పేరెంట్స్‌తో చెప్పలేని ఎన్నో విషయాలను తాను తన సోదరితో మాత్రమే పూర్తిగా పంచుకుంటానని, ఆమె తన బెస్ట్ కాన్ఫిడెంట్ అని వెల్లడించారు.

## వివాహబంధంతో ఒక్కటైన

# అర్జున్ రాంపాల్,గాబ్రియెల్లా



బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్ మరోసారి పెళ్లి బంధంలోకి అడుగుపెట్టారు. 'ధురంధర్' సినిమాతో పాన్ ఇండియా స్థాయిలో విలన్‌గా మరింత గుర్తింపు తెచ్చుకున్న అర్జున్ రాంపాల్.. తన ప్రియురాలు, మోడల్, నటి గాబ్రియెల్లా డెమెట్రియాడెస్‌ను అధికారికంగా వివాహం చేసుకున్నారు. ఎన్నో ఏళ్లుగా సహజీవనం చేస్తున్న ఈ జంట తాజాగా తమ బంధానికి అధికారికంగా మూడుముళ్ల బంధంతో ముగింపు పలికింది. అర్జున్ రాంపాల్, గాబ్రియెల్లా డెమెట్రియాడెస్‌లు ఉత్తర గోవాలోని మపుసా సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్టర్ మ్యారేజ్ చేసుకున్నట్లు సమాచారం. సాయంత్రం 4 గంటల సమయంలో ఈ జంట కార్యాలయానికి చేరుకున్నట్లు తెలుస్తోంది. పెళ్లి సందర్భంగా ఇద్దరూ ఎలాంటి హంగూ ఆర్భాటాలకు వెళ్లకుండా చాలా సింపుల్‌గా సాధారణ దుస్తుల్లో కనిపించారు. రిజిస్టర్ మ్యారేజ్ సమయంలో కుటుంబ సభ్యులు, కొందరు స్నేహితులు, అత్యంత సన్నిహితులు మాత్రమే వారితో ఉన్నట్లు సమాచారం. గోవాలో అమల్లో ఉన్న యూనిఫామ్ సివిల్ కోడ్ నిబంధనల ప్రకారం వీరి వివాహం నమోదు చేసినట్లు మపుసా సబ్-రిజిస్ట్రార్ సూరజ్ వెర్నేకర్ వెల్లడించారు. అర్జున్ రాంపాల్, గాబ్రియెల్లా డెమెట్రియాడెస్ 2018 నుంచి రిలేషన్‌షిప్‌లో ఉన్నారు. చాలా కాలంగా కలిసి జీవిస్తున్న ఈ జంట తమ వ్యక్తిగత జీవితానికి సంబంధించిన విషయాలను మాత్రం పెద్దగా బయటకు వెల్లడించలేదు. అయితే సోషల్ మీడియాలో అప్పుడప్పుడు కలిసి కనిపిస్తూ తమ అభిమానులకు తమ బంధాన్ని పరిచయం చేస్తూ వచ్చారు.

# ఇరుముడి బాక్సాఫీస్ వద్ద పాజిటివ్ టాక్

మాస్ మహారాజా రవితేజ హీరోగా శివ నిర్వాణ దర్శకత్వంలో తెరకెక్కిన 'ఇరుముడి' ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద పాజిటివ్ టాక్‌తో మంచి జోష్‌లో దూసుకెళ్తుంది. రిలీజ్ అయిన ఫస్ట్ డేనే పాజిటివ్ టాక్ తెచ్చుకున్న ఈ సినిమా.. ప్రేక్షకుల నుంచి వస్తున్న స్పందనతో భారీ వసూళ్ల దిశగా వేగంగా అడుగులు వేస్తోందని ట్రేడ్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో 'ఇరుముడి'కు సంబంధించి ఓ ఆసక్తికరమైన విషయం ఇప్పుడు సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఈ ప్రాజెక్ట్‌పై మొదటి నుంచే పూర్తి నమ్మకంతో ముందుకు వెళ్లినట్లు సమాచారం. కథ, కాన్సెప్ట్‌పై నమ్మకం ఉన్నప్పటికీ.. ఓటీటీ రైట్స్ విషయంలో సినిమా స్టార్టింగ్‌లో మాత్రం అనుకున్న స్థాయిలో ఆసక్తి కనిపించలేదనే ప్రచారం జరిగింది. ముఖ్యంగా ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ తొలుత 'ఇరుముడి' డిజిటల్ రైట్స్‌పై పెద్దగా ఆసక్తి చూపలేదని ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ వినిపించింది. అయినప్పటికీ మైత్రీ మూవీ మేకర్స్ ఎక్కడా వెనక్కి తగ్గకుండా.. కథ, రవితేజ పాత్ర, శివ నిర్వాణ టేకింగ్‌పై ఉన్న నమ్మకంతో ఈ సినిమాను భారీ స్థాయిలో తెరకెక్కించినట్లు తెలుస్తోంది. సినిమా ప్రమోషన్స్ మొదలైన తర్వాత పరిస్థితులు మారినట్లు ఇండస్ట్రీ వర్గాల సమాచారం. ముఖ్యంగా 'ఇరుముడి' టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదలైన తర్వాత సినిమాపై ఒక్కసారిగా ప్రేక్షకుల్లో ఆసక్తి పెరగడంతో పాటు, ఈ చిత్రంలో రవితేజను ఇంతకుముందెన్నడూ చూడని విధంగా కొత్త తరహా పాత్రలో చూపిస్తున్నారనే విషయం బయటకు రావడంతో ప్రేక్షకుల్లో అంచనాలు ఈ మూవీపై అంచనాలు మరింత పెరిగాయి. ఈ క్రేజ్‌ను గమనించిన నెట్‌ఫ్లిక్స్.. ఆ తర్వాత 'ఇరుముడి' డిజిటల్ రైట్స్ కొనుగోలుకు ఆసక్తి చూపినట్లు ప్రచారం జరుగుతోంది. చివరకు మైత్రీ మూవీ మేకర్స్‌తో ఒప్పందం కుదుర్చుకుని ఓటీటీ హక్కులను భారీ ధరకు సొంతం చేసుకున్నట్లు ప్రస్తుతం సినీ వర్గాల్లో జోరుగా చర్చ సాగుతోంది. ప్రస్తుతం థియేటర్లలో ఈ సినిమాకు వస్తున్న స్పందనను చూస్తే.. మైత్రీ మూవీ మేకర్స్ ఈ కథపై పెట్టుకున్న నమ్మకం ఫలించినట్లే కనిపిస్తోందని ట్రేడ్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఒకవైపు బాక్సాఫీస్ వద్ద ఈ సినిమా మంచి వసూళ్లు సాధించే దిశగా దూసుకెళ్తుండగా.. మరోవైపు డిజిటల్ రైట్స్ దక్కించుకున్న నెట్‌ఫ్లిక్స్‌కు కూడా ఈ విజయం కలిసొచ్చే అవకాశం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.




## స్పిరిట్ కోసం భారీగా పారితోషికం డిమాండ్

# నటి దీపికా పదుకొణెపై

## ప్రణయ్ ఆరోపణలు



ప్రభాస్ హీరోగా సందీప్ వంగా దర్శకత్వంలో రానున్న చిత్రం 'స్పిరిట్' నుంచి దీపికా పదుకొణె వైదొలగడంపై అప్పట్లో తీవ్ర చర్చ జరిగింది. తాజాగా సందీప్ సోదరుడు ప్రణయ్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ఆమె ప్రాజెక్ట్‌ను నుంచి వెళ్లిపోవడానికి కారణాన్ని పంచుకోవడంతో ఈ విషయం మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. దీపిక ఈ సినిమా నుంచి వైదొలగడానికి కారణాన్ని ప్రణయ్ వివరించారు. తన డేట్స్ సర్దుబాటు చేయడంతో పాటు దీపిక భారీ పారితోషికం అడిగారని చెప్పారు. అలాగే సినిమా లాభాల్లో 10 శాతం వాటా అడిగారని తెలిపారు. ఈ కామెంట్స్ ఒక్క రోజుల్లోనే టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారాయి. తాజాగా దీనిపై ఓ నెటిజన్ పెట్టిన పోస్ట్‌కు దీపిక లైక్ చేసి తన స్పందనను పరోక్షంగా తెలిపారు. 'ఒక మహిళ ఇలాంటి డిమాండ్‌లు చేస్తే సహించలేకపోతున్నారు. ఆమె నో చెప్పడం వల్ల ఈగో సమస్యలు వచ్చాయి. ఇది కేవలం పురుషాధిక్య అహంకార సమస్య మాత్రమే అని ఇన్‌స్టాలో ఒకరు పెట్టిన పోస్ట్‌కు దీపిక లైక్ చేయడం ఇప్పుడు వైరల్ అవుతోంది. హైఓల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్‌గా రానున్న 'స్పిరిట్' లో మొదట దీపికను ఎంపిక చేశారు. ఈ ప్రాజెక్ట్ కోసం దర్శకుడు సందీప్ ఆమెతో ఏడాదిన్నర వర్క్ చేశారు. అయితే ఆ తర్వాత దీపిక స్థానంలోకి త్రిప్తి దిమ్రిని తీసుకున్నారు. ఆ సమయంలో దీపిక ఈ కథను లీక్ చేశారనే ఆరోపణలు కూడా వచ్చాయి.

# తమిళ చిత్ర పరిశ్రమలో సంక్షోభం.. సెప్టెంబర్ 1 నుంచి కొత్త సినిమాల విడుదల బంద్

కోలీవుడ్‌లో థియేటర్లు మరియు ఓటీటీ వేదికల మధ్య నెలకొన్న వివాదం తారాస్థాయికి చేరింది. తమిళ చిత్ర పరిశ్రమలో ఉద్రిక్త పరిస్థితుల నడుమ తమిళ ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ మరియు తమిళనాడు యాక్టివ్ ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ సంయుక్తంగా అత్యంత కీలకమైన సంచలన నిర్ణయం తీసుకున్నాయి. వచ్చేనెల సెప్టెంబర్ 1వ తేదీ నుంచి కొత్త తమిళ సినిమాల థియేట్రికల్ విడుదలతో పాటు, అన్ని రకాల సినిమా షూటింగ్‌లు మరియు పోస్ట్ ప్రొడక్షన్ పనులను పూర్తిగా నిలిపివేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించాయి. సినిమా థియేటర్లలో విడుదలైన కనీసం 8 వారాల (రెండు నెలలు) తర్వాతే చిత్రాలను ఓటీటీ ప్లాట్‌ఫారమ్‌లలో స్ట్రీమింగ్ చేయాలనే డిమాండ్‌పై థియేటర్ల యజమానులు, డిస్ట్రిబ్యూటర్లు పట్టుబడుతున్నారు. అయితే, ఈ నిబంధనలను ఏకపక్షంగా తమపై రుద్దడాన్ని నిర్మాతల వర్గం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఈ ఏకపక్ష నిర్ణయాల వల్ల పరిశ్రమకు ప్రతిఏటా కోట్లాది రూపాయల ఆర్థిక నష్టం వాటిల్లుతోందని, దీనిపై స్పష్టత వచ్చే వరకు వెనక్కి తగ్గేది లేదని నిర్మాతలు స్పష్టం చేశారు. ఈ వివాదం కేవలం థియేటర్లు, ఓటీటీలకే పరిమితం కాకుండా కోలీవుడ్‌లో పెద్ద ఎత్తున సంక్షోభానికి దారితీసింది. ఈ ఇబ్బందుల నుంచి గట్టెక్కేందుకు, పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలపై తమిళనాడు ప్రభుత్వం జోక్యం చేసుకుని తగిన పరిష్కారం చూపాలని ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ కోరుతోంది. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు సంబంధిత శాఖల మంత్రులను కలిసి వినతిపత్రం సమర్పించనున్నట్లు వారు వెల్లడించారు. సెప్టెంబర్ 1 నుంచి అన్ని రకాల సినీ కార్యకలాపాలు నిలిచిపోనుండటంతో తమిళ చిత్ర పరిశ్రమలో తీవ్రమైన అనిశ్చితి నెలకొంది.